జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 28 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 323 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:45 AM , సూర్యాస్తమయం : 06:19 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

**నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితులకు పరిహారం**
**సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు**

న్యూఢిల్లీ,జనవరి27(ప్రజాజ్యోతి): యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది.

మిగతా1 2లో..

## సిట్ విచారణకు హాజరైన సంతోష్ రావు

హైదరాబాద్,జనవరి27(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్

మిగతా 2లో..

# పురపోరుకు నగారా మోగింది



- మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా
- ఫిబ్రవరి 11న పోలింగ్.. 12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్.. అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ.. 30 వరకు గడువు
- 31న నామినేషన్ల పరిశీలన.. ఫిబ్రవరి 3వరకు ఉపసంహరణ
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్రంలోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 11న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించి, 13వ తేదీన ఫలితాలు వెలువడుతాయని ఆమె పేర్కొన్నారు. నేటి నుంచే (ఫిబ్రవరి 28) నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమతుందని.. ఫిబ్రవరి 3వ తేదీన గడువు ముగుస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ కల్లా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.**



హైదరాబాద్,జనవరి27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు

మిగతా 2లో..



### భారత్-ఐరోపా సమాఖ్య మధ్య
## స్వేచ్ఛావాణిజ్యం

**ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ**
**వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు**

న్యూఢిల్లీ,జనవరి27(ప్రజాజ్యోతి): భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు.

మిగతా 2లో..



## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం**
**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ,జనవరి27(ప్రజాజ్యోతి): బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన మంగళవారం అఖజలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి

మిగతా 12లో..

## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

- నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు
- పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,జనవరి27(ప్రజాజ్యోతి): ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్-ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది.

మిగతా 12లో..

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

హైదరాబాద్,జనవరి27 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే

మిగతా 12లో..

## వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు

**బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు**

న్యూఢిల్లీ,జనవరి27(ప్రజాజ్యోతి): ఐదురోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు మంఘలవారం దేశవ్యాప్తంగా సమ్మెకు దిగారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

మిగతా 12లో..

### నేటినుంచే
# మేడారం జాతర
## మొదలైన జాతర సందడి

- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్
- ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్, కేటీఆర్





ములుగు,జనవరి27: రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా

మిగతా 2లో..

## సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడు

- బొగ్గు గనుల టెండర్ల కేటాయింపులో అక్రమాలు
- రేవంత్ రెడ్డి తమ్ముడికి ఇప్పటికే దోచిపెట్టింది
- బావమరిది కోసం సింగరేణి బొగ్గు కాంట్రాక్టులు
- కుంభకోణంలో భట్టి, మంత్రులది కీలక పాత్ర
- సింగరేణిని అవినీతికి అడ్డాగా మార్చేశారు.
- దోపిడీకే 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన
- దీంతో వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారు
- దీనివెనుక సీఎం కుటుంబ సభ్యుల హస్తం
- సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి
- సిబీఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- గవర్నర్‌ను కలిసి ఫిర్యాదుచేసిన కేటీఆర్ బృందం
- సింగరేణి కుంభకోణంపై గవర్నర్‌కు ఫిర్యాదు
- కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి



హైదరాబాద్,జనవరి27(ప్రజాజ్యోతి): తెలంగాణలో సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడు అనే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బొగ్గు గనుల టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయంటూ నేడు గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న సింగరేణి బొగ్గు కుంభకోణంపై గవర్నర్ చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## మేడారం.. ఓ మహా జనజాతర!

తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ది చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం..మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది. నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్దతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేదరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.


# నేటినుంచే మేడారం జాతర

మొదటిపేజీ తరువాయి..

చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో



చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో



కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భక్తులందరికీ మేడారం జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను కొలుస్తూ భక్తులు ప్రతీ రెండేళ్లకొకసారి ఎంతో వైభవోపేతంగా జరుపుకునే అతిపెద్ద ఉత్సవం మన మేడారం జాతర' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే జాతర ఈ జాతర అని కొనియాడారు. సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తికి, త్యాగనిరతికి ప్రతీక ఈ సమ్మక్క సారలమ్మ మహా జాతర అని తెలియజేశారు. తెలంగాణతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే 'తెలంగాణ కుంభమేళా' మేడారం జాతర అని కేటీఆర్ అభివర్ణించారు. సమ్మక్క, సారలమ్మ తల్లుల దీవెనలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

మొదటిపేజీ తరువాయి..

నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

## సిట్ విచారణకు హాజరైన సంతోష్ రావు

మొదటిపేజీ తరువాయి..

కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ సోమవారం ఆయనకు నోటీసులు ఇచ్చింది. దాంతో ఇవాళ సంతోష్‌రావు సిట్ అధికారుల ఎదుట విచారణకు వచ్చారు. సోమవారం సిట్ నోటీసులు అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రేపు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరవుతానని, కేసు సంబంధించి వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని అన్నారు. కాగా ఇదే కేసులో గతంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను కూడా సిట్ విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేసింది.

## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

మొదటిపేజీ తరువాయి..

ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి.

## పురపోరుకు నగారా మోగింది

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.



## వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

### విధించిన రూట్లలోనే వెళ్లేలా చర్యలు
### రోడ్డు పక్కన వాహనాల నిలుపడం నిషేదం
### వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

వరంగల్,జనవరి27(ప్రజాజ్యోతి): భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్దం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు.

ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు.

తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా



వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఓఆర్‌ఆర్ నుంచి దామెర మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, నగరంలోకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. వాహనదారులు జాతీయ రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపవద్దని అన్నారు. పస్రా వరకు ఒకే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నవారికి మాత్రమే తాడ్వాయి నుంచి అనుమతి ఉంటుంది. మేడారంలో సూచించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు వస్తే జాతీయ రహదారిపై 35 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ ఎక్కడైనా నిలిచిపోతే వాహనాలను వెంటనే హోల్డింగ్ పాయింట్‌కు తరలించి క్లియర్ చేస్తాం. అధికారులు కూడా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు.

# ఎస్సై ఇమ్రాన్ ఖాన్‌ని సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు



నేరడిగొండ జనవరి 27 (ప్రజాజ్యోతి) : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నేరడిగొండ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్‌కి యువ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు ఉత్తమ ఎస్సై పురస్కారం పొందిన సయ్యద్ ఇమ్రాన్ ని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం, క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని వారు తెలిపారు.

# ఆర్య వైశ్య సంఘనూతన అధ్యక్షుడిగా మహాజన్ జలందర్ గుప్తా ఎన్నిక



ఖానాపూర్, జనవరి 27 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా మహాజన్ జలందర్ గుప్తా పోటీలో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి పాలెపు సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా సంఘ సభ్యులు, ప్రముఖులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందడంతో పాటు, సమాజ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు కొత్త అధ్యక్షులు మాట్లాడుతూ మహాజన్ జలందర్ గుప్తా, సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సభ్యుల ఐక్యతే సంఘ బలం అన్నారు విద్య,సేవా కార్యక్రమాలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో సంఘం చురుకుగా పనిచేస్తుందని చెప్పారు. సంఘాన్ని బలోపేతం చేసి, యువతను కూడా సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పాలెపు సుదర్శన్ సామల లక్ష్మీనారాయణ బెల్గాన్ ప్రవీణ్ లు తెలిపారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**– సమస్యలు పరిష్కరించాలని బ్యాంక్ ఉద్యోగుల నిరసన ర్యాలీ**





నిర్మల్, జనవరి 27 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో బ్యాంక్ ఉద్యోగుల ఐదు రోజుల బ్యాంకింగ్ పని దినాల డిమాండ్ తో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎస్బిఐ మెయిన్ బ్యాంక్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్బిఐ మెయిన్ బ్యాంక్ నుండి బస్టాండ్, నారాయణరెడ్డి మార్కెట్ మీదుగా బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎఫ్‌బియు నాయకులు టి.శ్రీనివాస్, రాథోడ్ శ్రీధర్ మాట్లాడుతూ 2023లో బ్యాంక్ వేతన సవరణలో భాగంగా ఐబిఏ ఒప్పుకున్న ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలుచేయకుండ ప్రభుత్వం మొండి వైఖరిని ఆపివేయాలని లేకుంటే ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామన్నారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్సీ లింగన్న మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పని రోజులను వెంటనే అమలు చేయాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు ,సీఐటీయూ నాయకులు, బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు బ్యాంక్ ఉద్యోగులు వారి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు టి.శ్రీనివాస్,రాథోడ్ శ్రీధర్ లింబాద్రి,లింగన్న,అశోక్, పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**– ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఆధార్–బ్యాంక్ అనుసంధానం అవసరం**
**– విద్య, వైద్యం, వ్యవసాయ రంగ లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి**
**– కలెక్టర్ కె.హరిత**



తిర్యాణి జనవరి 27 (ప్రజా జ్యోతి) : మారుమూల గ్రామాల్లోని సమస్యలను గుర్తించి, వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం తిర్యాణి మండల కేంద్రంలో నిర్వహించిన 'సంపూర్ణత అభియాన్ 2.0' సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలంటే ఆధార్ నమోదు మరియు బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం ముఖ్యమని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాలు, నెట్?వర్క్ సౌకర్యం లేని ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో అధికారులు మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అంగన్?వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల కోసం మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడం, తాగునీటి సమస్యల కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం కీలకమని సూచించారు. అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మండల ప్రత్యేక అధికారి రమాదేవి, ఎంపిడిఓ వేముల మల్లేష్?, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# బైకుపై గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సుడిగాలి పర్యటన



**బైకుపై వెళ్లి - భరోసా కల్పించి**

నేరడిగొండ జనవరి 27(ప్రజా జ్యోతి) : నేరడిగొండ మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాలు దాంశ్య తాండ, సుర్ధపూర్, రెంగన్ వాడి గ్రామాల్లో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బైకుపై సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మా గ్రామ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యే పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా సమస్యల కొరకు సుడిగాలి పర్యటనగా వచ్చి మాకు ధైర్యం చెప్పడం మా అదృష్టమన్నారు. రెంగన్ వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్ల నుంచి కనీస రోడ్డు సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలను ఆకస్మికంగా పర్యటించి. పరిశీలించాలని నిర్ణయించుకొని ఈరోజు బైకుపై పర్యటనలు ప్రారంభించడం జరిగిందన్నారు. కచ్చితంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించడమే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. పర్యటించిన ప్రతీ గ్రామ బాధను విన్నానని నేను ఉన్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్, జనవరి 27 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని ధర్నా చౌక్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత కూడ రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. దాదాపు 50 మంది రిటైర్డ్ ఉద్యోగ్యులు చని పోయారు అంటె కచ్చితంగా ఇవి ప్రభుత్వ హత్యలగానే పరిగణిస్తామన్నారు. ఈ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు వహిస్తుందని మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఇదే పిసిసి అధ్యక్షులు గా ఉన్న రేవంత్ రెడ్డి పెండింగ్లో ఉన్న డి ఏ లను తక్షణమే చెల్లిస్తామని చెప్పాడు.ఇప్పటి వరకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్న ఈ ప్రభుత్వం ఎందుకు చెల్లిస్తలేదని అని అన్నారు. సప్లిమెంటరీ బిల్లులను 15 రోజుల్లో చెల్లిస్తామన్నారు, ప్రస్తుతం సిపియస్ బిల్లును రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానన్నారు, ఇప్పటివరకు ఆ ఊసే లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు డివిల్ ఇచ్చే పెన్షన్లను కూడా సకాలంలో చెల్లిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే కొత్త పీఆర్సీ నీ ప్రకటించి ఆరు నెలల్లో సిఫారసు చేస్తా అని చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేలకోట్లు ఇచ్చే ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వకుండా ఎందుకు ఇలా గోసపెడుతున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్స్ లో హెల్త్ కార్డులు జారీ చేయడం లేదు, తద్వారా రిటైర్డ్ ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడతా ఉన్నారన్నారు. వేతనంలో కట్ చేసినటువంటి పిఎఫ్ ను కూడా చెల్లించడం లేదు. వీరి సమస్యలను ఎప్పటి వరకు పరిష్కరిస్తారో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ వీరి పక్షాన పోరాటం చేస్తుందని మీడియా వేదికగా తెలియజేసారు. చివరకు వారి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇద్దామంటే వారి పైన కూడా పోలీసుల చేత దౌర్జన్యం చేపించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు పదివేల కోట్ల రూపాయలు చెల్లించకపోగా నెలకు 750 కోట్ల రూపాయలు ప్రతినెలా చెల్లిస్తామని చెప్పి ఉపముఖ్యమంత్రి మాట తప్పుడు మరి ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కరిస్తారో మరి అలాగే ఎప్పటిలోగా ఈ క్యాలెండర్ విడుదల చేస్తారో అప్పటివరకు భారతీయ జనతా పార్టీ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల పోరాటం చేస్తుందని తెలియజేసారు.

కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు ఇస్తే వాళ్ల దగ్గర నుంచి కమిషన్లు వస్తాయని రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తే ఏమి రావని ఇలా ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందని మండిపడ్డారు.

ఈ ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వారి పక్షాన నిలబడి భారతీయ జనతా పార్టీ వారి కోసం పోరాటం చేస్తుందని తెలిపారు.




# పగలే వెన్నెల జగమే ఊయల పాట గుర్తుకొస్తుందంటే నవ్వగాదు సుమా



ఆసిఫాబాద్, జనవరి 27 (ప్రజాజ్యోతి) : అదే ఇంట్లోకి కొనుక్కుని తెచ్చిన బల్బులను పగలంతా ఆఫ్ చేస్తాం భయంతో వినయంగా జాగ్రత్తగా విద్యుత్ బిల్ పెరుగుతుందని,బల్బులు తొందరగా పాడవుతాయని..కాపాడు కుంటాం..అదే ప్రభుత్వ స్తంభాలపై వీధి బల్బులు ఏమైతే..మనకేంటి లే..బిల్ రాదు.. జీతం వస్తుంది. పగలంతా, రాత్రంతా వీలైతే నాన్ స్టాప్ వెలగ నియ్యవయ్యా బాబు నీ సొమ్ము నాసొమ్ము ఏమైనా పోతందా అనేట్టుగా ఉన్నారు.అడిగితే..ఇది చూస్తే ఎనకటి పాత ఓ చిత్రంలోని పగలే వెన్నెల జగమే ఊయల పాట గుర్తుకొస్తుందంటే నవ్వగాదు సుమా.. అంటే అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. అడిగితే అలా ఉంది భావ పరిజాలం.. విద్యుత్ సరఫరా వృధా చేయొద్దని ప్రభుత్వం చెబుతుంటే కొందరు అధికారులు వాంకిడి మండల వ్యాప్తంగా కేంద్రంలో, పల్లె పలు గ్రామాల్లో ఏదో ఒక చోట పట్టపగలే స్తంభాలపై బల్బులు వెలుగుతు దర్శనం ఇస్తున్నాయి. రాత్రిపూట మళ్ళీ వస్తాయో రావోనని ఆ ప్రాంతకుల్లో అనుమితా పలుకుతుంది.పట్టపగలంతా వీధి బల్బులు వేలగడంతో అవి అతి తొందరగా పాడు అవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,ఆరోపిస్తున్నారు. మళ్ళీ అధికారులను అడిగితే మొన్ననే పెట్టాము కదా అంటూ సమాధానాలకు ఏమి చేయలేక మళ్ళీ కొత్త బల్బులు వచ్చేదాకా ఆగండని సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు చెబుతున్నారని వారు నెట్టుకొస్తున్నారు. ఉన్నదాన్ని కాపాడుడుకొండని ఎనకటికి పెద్దలు చెబితే ఉన్నది పోయాక ఏమి లేదని చెబుతాం అన్నట్లుగా ఉంది ఈనాటి మన అధికారుల తీరు దీనికి నిదర్శనం అనేది ప్రశ్నార్థక గమనార్హం.గ్రామపంచాయతీ అధికారుల, విద్యుత్? అధికారులు పర్యవేక్షణ కొరవడితో వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్ లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.దీంతో విలువైన విద్యుత్? వృధా అవుతుందన్న విమర్శలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. మండలంలో పలు గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయని ఆరోపణలు లేకపోలేదు. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగు తుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్? వృధా అవుతుందని పలువురు వాపోతున్నారు.దీనికి విద్యుత్? శాఖ గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలుస్తోంది. ఆన్?ఆఫ్? స్విచ్?లను అధికారులు సిబ్బందితో చూడాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వం నిరంతరం విద్యుత్?ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్?ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారు.పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్? దీపాలు.. రాత్రి పూట ఆన్? చేసి ఉదయం పూట ఆఫ్? చేయాల్సి ఉంటుంది. అలా కొన్ని కాలనీల్లో, పలు పల్లె గ్రామాల్లో, ఎక్కడో ఒక చోట జరగడం లేదన్నా అభియోగాలున్నాయి.అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్?, ఆన్?ఆఫ్? స్విచ్?లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సర్పంచ్ సంతోష్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**– సామెల గ్రామంలో సంక్షేమ పథకాల అమలు**
**– ఇందిరమ్మ చీరలతో మహిళలకు ఆర్థిక భరోసా**
**– ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలన్నదే లక్ష్యం**
**– గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమం**
**– ఇందిరమ్మ పథకం విజయవంతం – గ్రామస్తుల హర్షం**



ఆసిఫాబాద్ టౌన్ జనవరి 27 ప్రజా జ్యోతి : సామెల గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గౌరవ సర్పంచ్? వాడ్గురే సంతోష్? ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్? సంతోష్? మాట్లాడుతూ.. మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మహిళలకు భరోసా కల్పించడంతో పాటు వారి ఆర్థిక భద్రతకు దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం.విలాస్? గ్రామ పటేల్? అదే సకారం పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. అలాగే గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో గ్రామంలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరిసిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ సాకారం కావాలంటే యువతను సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలి




జన్నారం, జనవరి 27 (ప్రజాజ్యోతి) : భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వికసిత్ భారత్ ఏ2047 సాకారం కావాలంటే యువతను సూపర్ పవర్ గా తీర్చిదిద్దాలి అని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ కలను సాకారం చేసుకునే దిశగా ప్రజల్లో, తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన వికసిత్ భారత్ సాకారం కావాలంటే యువతను సూపర్ పవర్‌గా తీర్చిదిద్దాలని, అలాంటి యువతను తయారు చేయడం విద్యాసంస్థల బాధ్యత అని, ఈ విజన్‌తోనే మా స్లేట్ స్కూల్ విద్యార్థులను తయారు చేస్తామని, ఇందులో మా స్లేట్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ముందుకెళ్తామని అన్నారు. ప్రతి పౌరుడు తాను చేస్తున్న పనికి కొద్దిగా ఎక్కువ చేసి బాధ్యతతో వ్యవహరిస్తే దేశాభివృద్ధిలో నిజమైన భాగస్వామ్యం సాధ్యమవుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను ప్రతిబింబించే విద్యార్థుల ప్రదర్శనలు సందేశాత్మక కార్యక్రమాలు కార్యక్రమానికి వచ్చిన అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం దేశ నిర్మాణంలో విద్య పాత్రను మరింత బలంగా గుర్తు చేస్తూ, సమాజం మొత్తం కలిసి వికసిత్ భారత లక్ష్య సాధనకు ముందుకు సాగాల్సిన అవసరాన్ని స్పష్టంగా చాటి చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈడాక్ కో ఆర్డినేటర్ అభిశాంత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# మద్యం సేవించి వాహనాలు నడపకూడదు-ఎస్.ఐ అనూష



జన్నారం, జనవరి 27 (ప్రజాజ్యోతి) : మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు.మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు.కళాజాత బృందం రమేష్ తోటి గాయకుకు తమ పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాజాత బృందం,ప్రజలు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్**



ఖానాపూర్ జనవరి 27 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల నాగరా మోగించిందిఅయితే వచ్చేనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఖానాపూర్‌లో కాషాయ జెండాను ఎగురవేయాలని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో మంగళవారం బిజెపి పార్టీ నుంచి పోటీ చేసే ఆశావాహు లతో 12 వార్డులో వేరువేరుగా సమావేశమయ్యారు. ఖానా పూర్ మున్సిపల్ ఎన్నికల బిజెపి ఇన్చార్జ్ పుల్లారావు యాదవ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. వార్డుల వారీగా పార్టీ శ్రేణులతో ఆశావాహులతో అభిప్రాయాలను సేకరించారు. సర్వేల ఆధారంగానే గెలిచే అభ్యర్థులను నిర్ణయించి కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు టికెట్ ను కేటాయిస్తామని రితీష్ రాథోడ్ అన్నారు. పార్టీ నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త నాయకులపై ఉందని సైనికుల్లా పనిచేసి కౌన్సిలర్లను గెలిపించి ఖానాపూర్ మున్సిపాలిటీలో కాషాయ జెండాను ఎగురవేయాలని ఈ రితీష్ రాథోడ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్, ఆత్మ నిర్బర్ భారత్ అసెంబ్లీ కన్వీనర్ అనిల్ రావు, సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న యాదవ్, పడాల రాజశేఖర్, లీగల్సెల్ అధ్యక్షుడు రాజశేఖర్ నాయకులు మంత్ర రాజం సురేష్ మహిళా నాయకురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా కె. రాజేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో) మహబూబ్‌నగర్ జిల్లా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై నియమితులైన ఇన్స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2009 బ్యాచ్‌కు



చెందిన కె. రాజేందర్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట్ మండలానికి చెందినవారు. గతంలో వికారాబాద్ జిల్లా తాండూరు ఇన్స్పెక్టర్‌గా, నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా, గద్వాల్ జిల్లా తదితర ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో ట్రాఫిక్ నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.ఇంతకుముందు జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన భగవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో కె. రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

# సద్దలగుండు డివిజన్‌లో సేవా కార్యక్రమాలు

- ఉచిత కంటి పరీక్షలు, బోర్ మోటార్ ప్రారంభించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని సద్దలగుండు డివిజన్–41లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్, లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి విరస నోల్ల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా





హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేయించుకుంటున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, కంటి అద్దాలను పంపిణీ చేశారు. అదేవిధంగా సద్దలగుండు ప్రాంతంలో నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం నరేష్, లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. గతంలో ఈ ప్రాంతంలో 14 రోజులకు ఒకసారి మాత్రమే నీరు వచ్చేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి రోజు నీటి సరఫరా అందించామని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం, మహిళలకు నాలుగు వేల పెన్షన్ వంటి అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతాయని, మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# “కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు”

గద్వాల జనవరి 27(ప్రజా జ్యోతి డివిజన్): సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు,వాణిజ్య సంస్థలు,కర్మాగారాలు,మోటారు రవాణా సంస్థలు,సహకార సంస్థలు,ధార్మిక లేదా ఇతర ట్రస్టుల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు సహాయ కార్మిక కమిషనర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు ఫారములు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చును.దరఖాస్తులను ఫిబ్రవరి 15వ,తేదీ లోపు సంబంధిత కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు.అసంపూర్తిగా ఉన్నవి లేదా గడువు ముగిసిన తరువాత సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడును.2024–25 విద్యా సంవత్సరంలో దిగువ తెలిపిన కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి వారి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు చెల్లించబడును.పదవ తరగతి,ఐటిఐ వారికి రూ.1,000లు,పాలిటెక్నిక్ వారికి రూ.1,500లు,ఇంజనీరింగ్, మెడిసిన్,లా,బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ,బీఎస్సీ నర్సింగ్,బీఎస్సీ హార్టికల్చర్, బీసీఏ,ఎంసీఏ,బి ఫార్మసీ,ఎం ఫార్మసీ,బీబీఏ,ఎంబీఏ,డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్,పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ కోర్సుల వారికి రూ.2,000లు, మార్కుల శాతం ఆధారంగా అభ్యర్థులు ఎంపిక చేయబడతారు.ఎంపికైన అభ్యర్థుల ఉపకార వేతనాలు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్లు మే డే నాటికి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి ఎం.సంతోష్

గద్వాల జనవరి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,ఇతర అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉంటుంది కాబట్టి తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ వీసీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఎన్నికల నిర్వహణపై అన్ని మున్సిపాలిటీల అధికారులతో తరచూ టెలి,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని,మిగతా ప్రక్రియ మొత్తం గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బందికీ మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ

సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,ఇతర అధికారులు,తదితరులు

జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







పాల్గొన్నారు.మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి ఎం.సంతోష్ గద్వాల జనవరి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,ఇతర అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉంటుంది కాబట్టి తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా

బి.ఎం.సంతోష్ వీసీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ఎన్నికల నిర్వహణపై అన్ని మున్సిపాలిటీల అధికారులతో తరచూ టెలి,వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని,మిగతా ప్రక్రియ మొత్తం గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బందికీ మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను తెలిపే వేదికలోనే చట్టానికి చుక్కెదురు!


- జాతీయ జెండా పట్ల అగౌరవం

- జాతీయ జెండా లతో మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ అలంకరణ, వెలుగులోకి వచ్చిన మీడియా ప్రతినిధుల అవగాహన లోపం.!

మహబూబ్‌నగర్, జనవరి 27 : ( ప్రజా జ్యోతి బ్యూరో ) “చూపుడు వేలు ఇతరులపై చూపితే మిగతా మూడు వేల్లు మనల్నే చూపిస్తాయి” అన్న సామెత రిపబ్లిక్ డే సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ వద్ద అచ్చుగుద్దినట్టుగా సరిపోయింది. సమాజానికి చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కలిగిన విలేకరుల వేదిక అయిన మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండా ప్లాస్టిక్ చిహ్నాలను దిమ్మెలకు, గోడలకు తోరణాలుగా కట్టడం ఇప్పుడు చర్చకు దారి తీసింది. భారత గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం–1971 ప్రకారం జాతీయ జెండా అలంకరణ వస్తువు కాదని, గౌరవంతో ధ్వజస్తంభంపై మాత్రమే ఎగరేయాల్సిన చిహ్నమని స్పష్టమైన నిబంధనలు ఉన్నా, అదే విషయాన్ని రోజూ వార్తల్లో చెప్పే మీడియా ప్రతినిధుల బృందం జాతీయ జెండా గౌరవం పట్ల అవగాహన లేని విధంగా కనిపించడం పాలమూరు ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. “ " దీపం ఉన్నా ..ఇల్లు చీకటి ” అన్న నానుడి ప్రెస్ క్లబ్ సందర్భంలో వినిపిస్తోంది. రిపబ్లిక్ డే అంటే రాజ్యాంగ విలువలను గుర్తుచేసుకునే రోజు. అదే రోజున రాజ్యాంగ ఆత్మకు విరుద్ధంగా జాతీయ జెండా ప్లాస్టిక్ చిహ్నాలను గోడల అలంకరణగా మార్చడం “చదువుకున్న వాడే చట్టం చదవకపోతే ఇంకెవరు చదువుతారు?” అన్న ప్రశ్నను లేవనెత్తుతోంది. చట్టం తెలియక సామాన్యుడు తప్పు చేస్తే సరిదిద్దుతారు, కానీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన మీడియా ప్రతినిధుల



బృందం నిర్లక్ష్యంగా వ్యవహరించి సదరు భారత గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం అమలు, వాటి నిబంధనల ఉల్లంఘన వారి అవగాహన రాహిత్యాన్ని ఎత్తి చూపిస్తోంది. భారత గౌరవ చిహ్నాల పరిరక్షణ చట్టం ప్రకారం జాతీయ జెండాను తోరణాలుగా, డెకరేషన్‌గా వినియోగించడం నేరమని, ఇందుకు జైలు శిక్షలు కూడా ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు.



“ఉపదేశం ముందు, ఆచరణ తరువాత” అనే ధోరణి కాకుండా, “ఆచరణే ఉత్తమ ఉపదేశం” అన్న సత్యాన్ని విలేకరులే ముందుగా గుర్తించాల్సిన అవసరం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.రిపబ్లిక్ డే వేడుకలు దేశభక్తికి ప్రతీకగా నిలవాలి గానీ, చట్టాలపై అవగాహన లోపాన్ని బహిర్గతం చేసే వేదికగా మారకూడదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ గౌరవ చిహ్నాల వినియోగంపై ప్రతి ఒక్కరూ మరింత జాగ్రత్త వహించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సజావుగా నిర్వహించాలి

మున్సిపల్ ఎన్నికల --నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జనవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొని చాలని ఆమె ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జిల్లాలోనినాగర్‌కర్నూల్, చేయాలని, ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణపై మున్సిపాలిటీ అధికారులతో తరచూ టెలీ కాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్







మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి రెండో సాధారణ మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉండేందున ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, తప్పిదాలు లేకుండా నిర్వహించేలా జిల్లా ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిం





కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల్లో 65 వార్డులు, 131 పోలింగ్ కేంద్రాలు, ఎన్నికలను చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. బుధవారం ఈనెల 28వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ ఎన్నికల్లో రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించబడతాయని, మిగతా ఎన్నికల ప్రక్రియ అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి మాస్టర్ శిక్షకుల ద్వారా అవసరమైన శిక్షణతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తల్లీ-బిడ్డకు ఏడాది భరోసా.! - మహబూబ్‌నగర్‌లో ‘యెన్నం హెల్త్ కార్డు’ ప్రారంభం

మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఐఎంఏ సహకారంతో ‘యెన్నం హెల్త్ కార్డు’ను ప్రవేశపెట్టినట్లు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ హెల్త్ కార్డును అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయిన మహబూబ్‌నగర్ నియోజకవర్గ మహిళలకు ఈ యెన్నం హెల్త్ కార్డు ద్వారా తల్లి, బిడ్డలకు ఒక సంవత్సరం పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తల్లులకు సమగ్ర వైద్యం అందించడం సామాజిక బాధ్యతగా భావించి, తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా మహబూబ్‌నగర్‌లోనే యెన్నం





హెల్త్ కిట్‌ను కూడా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని తల్లులు, శిశువుల ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఐఎంఏ డాక్టర్లతో చర్చించి ఈ ప్రత్యేక హెల్త్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్డు ఉన్నవారికి సంవత్సరం పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందుతాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పోలిస్తే మహబూబ్‌నగర్‌లో వైద్య ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయని, అలాగే ఇక్కడి డాక్టర్లు హైదరాబాద్ డాక్టర్లకు ఏమాత్రం తీసిపోని నైపుణ్యం కలిగి ఉన్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. 24/7 రోగుల సంరక్షణలో వైద్యులు నిమగ్నమవడం మహబూబ్‌నగర్ అదృష్టమని వ్యాఖ్యానించారు. భగవంతుడు వైద్యుల రూపంలో రోగులకు ప్రాణం పోస్తాడని, హైదరాబాద్ లాంటి మహానగరాల్లో అధిక ఆదాయ అవకాశాలు ఉన్నప్పటికీ మహబూబ్‌నగర్ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఇక్కడ ఆసుపత్రులు నిర్వహిస్తూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ చేస్తున్న కృషికి ఐఎంఏ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం ఐఎంఏ వైద్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ఐఎంఏ వైద్యులు, ప్రభుత్వ వైద్యులు కలిసి ఉచిత మెడికల్ క్యాంపును కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుతో పోరుకు సిద్ధం

-రాష్ట్ర యువజన విభాగం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 27 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని రాష్ట్ర యువజన విభాగం నాయకులు, మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.









తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకుకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల వార్డుల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం జరిగిందని,ఈ రోజు మరి కొంత మంది పేర్లను ఖరారు చేసామని తెలిపారు. ఈ సారి తెలంగాణ వ్యాప్తంగా జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేసి కొన్ని సీట్లు కైవసం చేసుకుంటుందని,మన నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కూడా కొన్ని సీట్లు అయిన కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మఖ్తల్ మున్సిపాలిటీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లి ప్రతి వార్డులో గట్టి పోటీ ఇచ్చి గెలుపు దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో జనసేన పార్టీని బలపోచం చేసేందుకు గట్టిగా పని చేస్తాం అనే వాళ్లకు, ముఖ్యంగా యువకులకు పార్టీ బీ ఫారం అందించేందుకు జనసేన పార్టీ ముందుంటుందని అని తెలిపారు. కావున మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు,యువకులు ఆలోచనతో గతంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగినటువంటి అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన రెండేళ్ల పాలనలో చేసినటువంటి అభివృద్ధిని ప్రజలు గమనిస్తూ జనసేన పార్టీ ఆశయ సిద్ధాంతాలను ఆదరించి జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదిస్తారని ఆయన అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎక్కడ కూడా వెనక తగ్గకుండా అందరూ కలిసికట్టుగా ప్రజల ముందుకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనస్నాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ హంటర్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

• 9 నెలల గర్భిణీ డాక్టర్ దుర్మరణం



**హనుమకొండ జనవరి 27 (ప్రజాజ్యోతి)** : వరంగల్ హంటర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన డాక్టర్ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఆమెను వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో హంటర్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. లారీ ఢీకొనడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి డాక్టర్ మమతను సమీప ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదాన్ని నింపింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచర వైద్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్?ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంపై వైద్య వర్గాలు, స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, హంటర్? రోడ్డులో ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు భద్రత చర్యలను మరింత కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఆత్మకూరు, జనవరి 27 (ప్రజాజ్యోతి)** : అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అప్పయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ రహదారిపై ఊరుగొండ, గూడెప్పాడు, కటాక్షపూర్, అక్కంపేట ప్రధాన ఆర్చి వద్ద మెడికల్ ఎమర్జెన్సీ సబ్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సెంటర్స్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. ఉమ్మడి జిల్లాలో కొనసాగుతున్న 22 మినీ మేడారం జాతరలలో వైద్య సేవలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతర సబ్ సెంటర్ లో కరెంటు, గ్రౌండ్ మ్యాట్, టాప్ మ్యాప్, తాగు నీరు లాంటి సౌకర్యాలు కల్పించాలని డాక్టర్ స్పందన ఈవో దృష్టికి తీసుకెళ్లినట్టు జిల్లా వైద్య అధికారికి తెలిపారు. వెంటనే స్పందించిన జిల్లా వైద్యాధికారి సౌకర్యాలు కల్పించాలని ఈవో ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు ఇస్తున్న చికిత్సలు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించారు. పరిశుభ్రత, సిబ్బంది హాజరు, ప్రసూతి సేవలు, అత్యవసర సేవల అమలుపై వైద్యాధికారి స్పందనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డీఎంహెచ్ఓ తెలిపారు. ఈ తనిఖీలో స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ స్పందన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'గురు రత్న' ఉత్తమ యువ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పత్తిపాక వాసి,



**శాయంపేట: జనవరి 27 ప్రజా జ్యోతి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన మునిగాల రాజు గత పది సంవత్సరాలకు పైగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడగా సేవలందిస్తున్నారు. ఆయన నిబద్ధత క్రమశిక్షణ విద్యార్థి కేంద్రీత బోధన విశేషమైన గుర్తింపుతో హనుమకొండలోని రెసొనెన్స్ జూనియర్ కాలేజీలో ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు, విద్యా రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను ఆంధ్రప్రదేశ్--తెలంగాణ గురు రత్న--2026 ఉత్తమ యువ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును చెన్నైలోని ఏఎంఈటీ యూనివర్సిటీ మరియు డా.రామచంద్రన్ మెరిటైమ్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రకటించగా, ఆదివారం ఏఎంఈటి యూనివర్సిటీలోని శ్రీ జానకీరామన్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంఈటి యూనివర్సిటీ వ్యవస్థాపకులు డా. జె రామచంద్రన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డుతో పాటు రాజు కు ఫ్రేమ్ చేసిన సర్టిఫికెట్, పతకం (మెడల్) మరియు నగదు బహుమతి అందజేశారు. ఈ గౌరవాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


# ప్రోటోకాల్ టీ షర్ట్స్ ఆవిష్కరించిన మంత్రి


అధికారులకు పంపిణీ



**ఏటూర్ నాగారం జనవరి 27 ప్రజా జ్యోతి** : మేడారం హరిత హోటల్‌లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ప్రోటోకాల్ టీ షర్ట్స్ ఆవిష్కరించి అధికారులకు అందించించిన రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క మంత్రి సీతక్కతో డిఆర్‌డిఓ వెంకటేష్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో ప్రైవేటు ఆస్పత్రులు ఉచిత వైద్య సేవలు అభినందనీయం





**ఏటూర్ నాగారం జనవరి 27 ప్రజా జ్యోతి** : చక్రవర్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క మేడారం జాతర సందర్భంగా బస్ స్టాండ్ నుండి గద్దెల వైపు వెళ్ళే మార్గాలో మ్యూజియం వద్ద హన్మకొండకు చెందిన ప్రముఖ చక్రవర్తి ప్రైవేట్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంబించారు జాతరకు వచ్చిన భక్తులు వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంప్పాడు జాతరలో 'రెడ్ క్రాస్ ఉచిత ఆరోగ్య సేవలు' ప్రారంభం



**ఆత్మకూరు, జనవరి 27 (ప్రజాజ్యోతి)** : ఆత్మకూరు మండలం అగ్రంప్పాడు సమ్మక్క--సారలమ్మ జాతర ?లో రెడ్ క్రాస్ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. సమ్మక్క--సారక్క జాతర సందర్భంగా

## జూట్ బ్యాగ్స్, హెల్మెట్స్ పంపిణి

?అగ్రంపహాడ్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపద సమయంలో రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడటమే కాకుండా, ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ రెడ్ క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్?గా హనుమకొండను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ, తమ పాలకవర్గ సహకారంతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే



సమ్మక్క--సారక్క జాతర సందర్భంగా అగ్రంపహాడ్ లో ప్రతిసారి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేస్తూ, ఐదు రోజుల పాటు భక్తులు మరియు ప్రజలకు వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ సౌజన్యంతో ఎస్ జే పి ఫౌండేషన్ సహకారంతో హెల్మెట్లు, అలాగే వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా జూట్ బ్యాగ్స్?ను పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిల్ల రమణారెడ్డి, ఆర్?డీఓ కె. నారాయణ, దేవస్థాన ఇ ఓ నాగేశ్వర్ రావు, ఆత్మకూర్ సీఐ సంతోష్, అగ్రంపహాడ్ జాతర చైర్మన్ వంచ రంగా రెడ్డి, ఏ ఎం సి సుధాకర్ రెడ్డి, అగ్రంపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్, అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య, రెడ్ క్రాస్ వైద్యులు డా. జె. కిషన్ రావు, అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి ఆరె కులస్తుల నాయకులు నివాళి



**ఎల్కతుర్తి జనవరి 27 (ప్రజా జ్యోతి)** : ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న ఆరె కులస్తుల సంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ ఆరెకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకన్న మరియు తెలంగాణ రైతు రక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రాష్ట్ర నాయకులు కొడగాని నరసింహారావు, ఆరె కుల రాష్ట్ర కార్యదర్శి సుఖినే సంతాజి, ఆరె కుల జిల్లా సహాయ కార్యదర్శి అంబీర్ శ్రీనివాస్, ఆరె కుల మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, బూర్గుల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కదం రాజు, కారెట్లపల్లి నగేష్, మోరె బాబురావు, కారెట్లపల్లి రమేష్, సుకినే చిరంజీవి, వరికెల రాజేశ్వరరావు, అంబీర్ చంద్రావు, కార్యకర్తలతో కలిసి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరె కులస్తుల సంఘం నాయకులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి ప్రజాసేవలో సోలంకి రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పట్ల గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆరె కులస్తుల తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# దారులన్నీ మేడారం వైపే

• మేడారం మహా జాతరకు సర్వం సిద్ధం

• నేటి నుంచి 4 రోజులపాటు వన జాతర జన జాతర

**ఏటూర్ నాగారం జనవరి 27 ప్రజా జ్యోతి** : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, ఆదివాసీ కుంభమేళాగా పిలుచుకునే మేడారం మహా జాతర నేటి నుంచి అంగరంగ వైభవంగా జరుగనుంది. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల రాకతో మహా జాతర మొదలు కానుంది ఆ తర్వాతి రోజు సమ్మక్క తల్లి గద్దెపై కొలువు దీరనుంది దీంతో వన దేవతలతో నిండుజాతర ఆవిష్కృతం కానుంది. మహా జాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తుల రద్దీ మొదలైంది. పల్లె, పట్నం తేడా లేకుండా వాహనాలు మేడారానికి వరుస కడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దఎత్తున వన దేవతల చెంతకు చేరుతున్నారు. వారాంతాల్లో 8 నుంచి 10 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తున్నారు. ఇక గద్దెలపైకి తల్లులు వచ్చేనాటికి ఊళ్లకు ఊళ్లే మేడారానికి తరలి వెళ్లనున్నాయి. మేడారం మహా జాతరను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం, భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఆలయ అభివృద్ధి, జాతర ఏర్పాట్ల కోసం రూ.251 కోట్లు వ్యయం చేసింది. మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం జాతర విధులు నిర్వహించనున్నారు. మరో 2 వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా సేవలందించనున్నారు. జాతర వేళ భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒక్కో జోన్‌కు జిల్లా స్థాయి అధికారి ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తారు. ఒక్కో సెక్టార్‌కు మండల స్థాయి అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, నార్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు



ఏర్పాటు చేశారు. మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్యవసర స్పందన బృందాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. మొబైల్ నెట్‌వర్క్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా 27 శాశ్వత టవర్లతో పాటు 33 మొబైల్ టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. మొత్తం 5,482 తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలాచరించే భక్తుల కోసం 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు. జాతరలో ప్రధానమైన పారిశుద్ధ్య నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను



ప్రభుత్వం చేసింది. 285 బ్లాకుల్లో 5,700 టాయిలెట్లను సిద్ధం చేసింది వీటికి అదనంగా మొబైల్ టాయిలెట్స్?ను అందుబాటులోకి తేనున్నారు. 5 వేల మంది సిబ్బందిని, 150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషన్లు, 12 జేసీబీ, 40 స్వచ్ఛ ఆటోలు, 16 డోజర్లను రంగంలోకి దింపారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా టీజీఎన్పీడీసీఎల్ ద్వారా 196 ట్రాన్స్?ఫార్మర్లు, 911 విద్యుత్ స్తంభాలు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా 350 మంది సిబ్బందిని నియమించారు. మహా జాతర నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ 4 వేల బస్సులను నడుపుతోంది. ఆరోగ్య సేవల కోసం 5 వేల మంది సిబ్బందిని ప్రభుత్వం నియమించింది.

# ఓట్లు సీట్లు అధికార యావ తప్ప పట్టణ సమస్యలపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు

- ఎన్నికల హామీలను విస్మరించిన పార్టీలను ఎలక్షన్లో ఓడించాలి
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ




**నర్సంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)** : నర్సంపేట ఓట్లు సీట్లు అధికారం కోసం ప్రజలను మభ్యపెట్టడం తప్ప పట్టణ సమస్యలపై పాలక పార్టీలకు కనీస చిత్తశుద్ధి లేదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డివిజన్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన పాలక పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కేశెట్టి సదానందం అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభాపరంగా పట్టణ విస్తృతి పెరిగిన అభివృద్ధి పరంగా అందుకు తగిన విధంగా లేదని అందుకు ప్రధాన కారణం పాలకుల నిర్లక్ష్యమేనని అన్నారు. నర్సంపేట పట్టణ మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నామని ప్రచార ఆర్భాటం చేస్తున్న ఆచరణలో పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించడంలో వైఫల్యం చెందారని ఈ క్రమంలో సంపాదననే ధ్యేయంగా స్వార్థంతో పనిచేస్తున్నారని ఆరోపించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చిత్తశుద్ధితో అభివృద్ధికి బాటలు వేసే విధంగా నీతిగా నిజాయితీగా పట్టుదలతో పనిచేసే అభ్యర్థులను ఆదరించాలని డబ్బులు మద్యం ఇతర ప్రలోభాలతో ఓట్లను కొనుగోలు చేసి గెలిచి దోచుకోవాలనే అభ్యర్థులను మట్టి కరిపించి ప్రజల కోసం పరితపిస్తూ నీతిగా నిజాయితీగా సమస్యల పరిష్కారానికి పట్టణాభివృద్ధికి తోడ్పడే ఎంసిపిఐ(యు) అభ్యర్థులను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషుక్ పార్టీ పట్టణ నాయకులు మోటం సురేష్ అనుమల రమేష్ బండారి మల్లేష్ సాంబన్న రవి రథం తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను గడపగడపకు వివరిస్తున్న మాజీ కౌన్సిలర్



**నర్సంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)** : నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 మోసపు హామీల పై..18వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ప్రతి గడపగడపకు పంపిణీ చేస్తున క్రమంలో వార్డులోని స్థానికులు ఒకరు సీసీ రోడ్డు వేస్తా అన్నారు..ఏమైందని అడగగా.. స్థానిక మాజీ కౌన్సిలర్ గా తన బాధ్యతగా దేవోజు తిరుమల సదానందం తనతో మాట్లాడుతూ.గత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధికై (ఖఖీణ×జూ) నుండి 42 కోట్ల రూపాయల నిధులు తీసుకురాగా.మన వార్డు అభివృధి కోసమై 2 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని.ఆనాడే మున్సిపల్ లో తీర్మానమై టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందని అన్నారు..టెండర్ పైసలు కూడా తానే చెల్లించడం జరిగిందని అన్నారు.. మార్పులో భాగంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెంటనే అట్టి పనుల టెండర్లను రద్దుచేసి..2 రెండు సంవత్సరాలుగా కాలయాపన చేసి..మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆనాడు రద్దు చేసిన టెండర్ పనులనే.. కాంగ్రెస్ నాయకులు వారి సొంత కాంట్రాక్ట్ పేరు మీద రీటెండర్ వేసుకొని..పనులు చేయడం జరుగుతుందని తెలిపారు..పెద్ది సుదర్శన్ రెడ్డి 42 కోట్ల రూపాయలు నిధులు తేలేదని..అట్టి పనుల టెండర్లను రద్దు చేయలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే పనులు ఆనాడు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతో కాదు అని నిరూపించగలుగుతారా.. దైవ సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని అన్నారు.

# మేడారం జాతరలో సత్తుపల్లి డిపో సేవలు అభినందనీయం

- డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ సేవలు అభినందనీయం



**ఏటూర్ నాగారం జనవరి 27 ప్రజా జ్యోతి** : మేడారం జాతరలో ప్రయాణికుల సేవలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు ఉండటం అభినందనీయమని ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి. శ్రీలత లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఏటూరు నాగారంలో మేడారం జాతరకు సత్తుపల్లి డిపో నుండి ఏర్పాటుచేసిన బస్సులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం నుండి మేడారంలకు 18 బస్సులను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈనెల 31వ తేదీ వరకు సత్తుపల్లి డిపో వారు ఏర్పాటు చేసిన బస్సులను ఏటూర్ నాగారం, వెంకటాపురం, చర్ల మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు. ఎన్నో ఏండ్లుగా మేడారం జాతరకు సత్తుపల్లి డిపో నుండి బస్సులను ఏర్పాటు చేసి సమ్మక్క సారలమ్మ దేవతల భక్తుల సేవలో ఆర్టీసీ సిబ్బంది ఉండడం సంతోషకరమని అన్నారు. ప్రయాణికుల సేవలో సత్తుపల్లి ఆర్టీసీ సిబ్బంది ఉండడం హర్షనీయమని ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ మల్లయ్య అన్నారు. అనంతరం బస్సులో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, ఉప సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ మల్లయ్య, వార్డు సభ్యులు, సత్తుపల్లి డిపో నుండి స్టేషన్ మేనేజర్ ఆనందం, కిన్నెర ఆనందరావు,ఏ డి సి లు కిరణ్ బాబు, వెంకటయ్య, సిబ్బంది ఎన్ రామకృష్ణ, రమణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వన నర్సరీ పనులు ప్రారంభించి, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలించిన సర్పంచ్ ప్రమీల శ్రీనివాస్

మునగాల, జనవరి 27 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో వన నర్సరీ పనుల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో





పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వన నర్సరీల ద్వారా మొక్కల పెంపకం చేసి పచ్చదనాన్ని పెంచాలని ప్రజలకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, బాలికల కళాశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గారు, ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, ఇతర సదుపాయాలపై సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా డ్రాయింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సర్పంచ్ ప్రమీల శ్రీనివాస్ గారు అభినందించి, విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, ఫీల్డ్ అసిస్టెంట్లు కృష్ణవేణి, ఓరుగంటి రవి, పాఠశాల సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో కోదాడకు గర్వకారణం

### పతకాలతో మెరిసిన కోఫోకన్ విద్యార్థులు

### చెన్నైలో మెరిసిన కోఫోకన్ కరాటే క్లబ్ ప్రతిభ

కోదాడ టౌన్, జనవరి 27 (ప్రజా జ్యోతి): చెన్నై మహానగరంలో ఇటీవల నిర్వహించిన కోఫోకన్ 22వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన స్టూడెంట్ కోఫోకన్ కరాటే క్లబ్ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటి పతకాల పంట పండించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో పోటీపడి, కోదాడ విద్యార్థులు అనేక విభాగాల్లో ప్రతిభ కనబరిచి మెడల్స్ కైవసం చేసుకోవడం విశేషం.ఈ పోటీల్లో సిల్వర్



మెడల్స్ఆరే హంసిక,సిహెచ్ మీరా,నౌహత,బ్రాంజ్ మెడల్స్సిహెచ్ సారిక రెడ్డి,టీ లేఖన,టీ కౌముది,సిహెచ్ నాగ రుద్ర,టీ రీహన్ వర్మ,లకులభించాయి.పథకాలు సాధించిన విద్యార్థులకు జపాన్‌కు చెందిన కోఫోకన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ షిహాన్ కెంజి టోమియామా స్వయంగా మెడల్స్ అందజేసి అభినందించారు. అలాగే విద్యార్థులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన కోచ్ మాధవి లతను ప్రత్యేకంగా సత్కరించి, ఆమె సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కోఫోకన్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ షిహాన్ కనకరాజు, జనరల్ సెక్రటరీ సెన్సార్ సెంథిల్ కుమార్ పాల్గొని విజేతలను అభినందించారు. కోదాడ నుంచి జాతీయ స్థాయిలో కరాటే క్రీడలో ప్రతిభ వెలుగులోకి రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అటెండర్ గ ప్రశంస పత్రం అందుకున్న రహెమత్ అలీ

భువనగిరి,జనవరి 27(ప్రజాజ్యోతి) భువనగిరి జిల్లా కేంద్రం లో ఉన్న,టెంరీస్ పాఠశాల లో గత కొద్ది



సంవత్సరాల నుండి అటెండర్ గ విధులు నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్న ఎండీ రహెమత్ అలీ ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన వేడుకల్లో యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు,ఎస్పీఅక్షంక్ష్ యాదవ్ మరియు ఆర్డీఓ కృష్ణ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ అటెండర్ ప్రశంస పత్రాన్ని అందుకున్న రహేమాత్ అలీ ఈ సందర్బంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గండ్ర శ్రీకాంత్ మరియు ఇతర ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ 'సోషల్ ఇంజనీరింగ్'ను కాంగ్రెస్ అనుసరిస్తుందా?

గత ఎన్నికల్లో పెటిక సామాజిక వర్గానికి బీఆర్ఎస్ 'అండ'.. కాంగ్రెస్ 'భరోసా'.. ఎవరి దారి ఎటు?

కోదాడ కాంగ్రెస్‌లో 'కందుల' చిక్కుముడి..

కాంగ్రెస్ 'ట్రబుల్ షూటర్'కు రిజర్వేషన్ సెగ..

కందుల కోటేశ్వరరావును పార్టీ కాపాడు కుంటుందా? వదులు కుంటుందా?

గడ్డుకాలంలో కాంగ్రెస్‌కు అండగా.. ప్రలోభాలకు లొంగని 'కందుల'

నిబద్ధతకు తగిన గౌరవం దక్కుతుందా?

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళగా ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణాల్లో భాగంగా పెటిక సామాజిక వర్గానికి చెందిన వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ కు ఆ పీఠాన్ని అప్పగించారు. రిజర్వేషన్ పరంగా సామాజికంగా బలంగా ఉన్నప్పటికీ, అప్పట్లో బీఆర్ఎస్ నాయకత్వం పెటిక సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించి, ఆ వర్గ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడంలో సఫలమైంది. రాజకీయాల్లో సామాజిక సమీకరణాలు అత్యంత కీలకం. బీఆర్ఎస్ హయాంలో పెరిక సామాజిక వర్గానికి దక్కిన గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందా? లేక కొత్త నాయకత్వానికి పెద్దపీట వేస్తుందా? అన్నది రాబోయే మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో తేలిపోనుంది.**



కోదాడ టౌన్, జనవరి 27( ప్రజా జ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళగా ఉన్నప్పటికీ, రాజకీయ సమీకరణాల్లో భాగంగా పెటిక సామాజిక వర్గానికి చెందిన వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ కు ఆ పీఠాన్ని అప్పగించారు. రిజర్వేషన్ పరంగా సామాజికంగా బలంగా ఉన్నప్పటికీ, అప్పట్లో బీఆర్ఎస్ నాయకత్వం పెటిక సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించి, ఆ వర్గ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడంలో సఫలమైంది. రాజకీయాల్లో సామాజిక సమీకరణాలు అత్యంత కీలకం. బీఆర్ఎస్ హయాంలో పెరిక సామాజిక వర్గానికి దక్కిన గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందా? లేక కొత్త నాయకత్వానికి పెద్దపీట వేస్తుందా? అన్నది రాబోయే మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో తేలిపోనుంది.

### రిజర్వేషన్ల చిక్కుముడి:

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో, కోదాడ మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ ఏ విధంగా ఉండబోతుందనేది కీలకం. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోయినా, గతంలో బీఆర్ఎస్ చేసినట్లుగా జనరల్ కోటాలో పెటిక నేతలకు అవకాశం ఇస్తారా? లేదా? అన్నదే పెద్ద చర్చ నియాంశంగా మారినది.కోదాడ మున్సిపల్ రాజకీయాలు ఇప్పుడు ఒక ఆసక్తికరమైన మలుపు తిరిగాయి. ముఖ్యంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్, టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మరియు 6వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు రాజకీయ భవిష్యత్తుపై పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిజర్వేషన్ల మార్పుతో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు గల్లంతు కావడంతో, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తన 'ట్రబుల్ షూటర్'ను ఎలా కాపాడుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది.రాజకీయాల్లో పదవులు ముఖ్యం కాదు, సిద్ధాంతం మరియు విధేయత ముఖ్యమని నిరూపించిన నేతల్లో కందుల కోటేశ్వరరావు ఒకరు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ వార్డు మెంబర్‌గా గెలిచిన ఆయన, అధికార పార్టీ నుండి ఎన్నో ప్రలోభాలు ఎదురైనా తన సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌ను వీడలేదు. కాంగ్రెస్ పార్టీ అత్యంత గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న సమయంలోనూ, అచంచలమైన విశ్వాసంతో పార్టీ జెండాను మోసిన పెరిక సామాజిక వర్గ నేతగా కాకుండా అన్ని సామాజిక వర్గాలలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.రిజర్వేషన్ల మార్పు వల్ల వార్డు గల్లంతైన కోటేశ్వరరావు లాంటి సీనియర్ నేతకు, 4 వార్డు మెంబర్ స్థానాల స్థాయిలో ప్రాధాన్యతను కాంగ్రెస్ కొనసాగిస్తుందా? లేదా? అన్నది ఆ వర్గ ఓటర్లలో ఆయన సొంత అనుచరులలో ఆందోళన కలిగిస్తోంది.

### పెటిక సామాజిక వర్గ బలం – కోటేశ్వరరావు ప్రాబల్యం:

కోదాడ మున్సిపాలిటీలో పెటిక సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఉంది. ఈ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతగా కందుల కోటేశ్వరరావుకు మంచి పట్టు ఉంది. గత ఎన్నికల్లో తన వార్డులోనే కాకుండా, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆయన, కౌన్సిల్‌లో ఫ్లోర్ లీడర్‌గా అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొన్నారు. సామాజిక సమీకరణాల దృష్ట్యా పెటిక ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే కోటేశ్వరరావు లాంటి నేత అవసరం పార్టీకి ఎంతో ఉంది.

### నిబద్ధతకు నిలువుటద్దం:

అప్పట్లో అధికార బీఆర్ఎస్ పార్టీలోకి ఎందరో నేతలు క్యూ కట్టిన తరుణంలో, కోటేశ్వరరావు మాత్రం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ వైస్ చైర్మన్ గా కౌన్సిల్ సమావేశాల్లో అధికార పక్షం తరుపున ప్రతిపక్షాలను తీరును ఎండగట్టడంలో ఆయన పోషించిన పాత్ర సామాన్యమైనది కాదు. కోదాడ మున్సిపల్ కౌన్సిల్‌లో 6వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజల గొంతుకను వినిపిస్తూనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు,పోరాడి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ఎంపీ నిధులు అత్యధిక తెచ్చి వార్డుని కోదాడ మున్సిపాలిలో నెంబర్ వన్ స్థానంగా తీర్చిదిద్ది,పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించారు.కష్టాల్లో తోడున్న నేతను కాపాడుకోవడం ద్వారానే పార్టీ పట్ల ప్రజల్లో, కార్యకర్తల్లో విశ్వాసం పెరుగుతుంది" అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రిజర్వేషన్ గండం ఉన్నా, ఆయనకున్న సామాజిక వర్గ బలం మరియు రాజకీయ అనుభవాన్ని పార్టీ ఏ విధంగా వాడుకుంటుందో వేచి చూడాలి.

### పార్టీ కాపాడుకుంటుందా?:వదులుకుంటుందా?:

ఒకవేళ కోటేశ్వరరావును పక్కన పెడితే, అది పెటిక సామాజిక వర్గంలో వ్యతిరేకతకు దారితీసే అవకాశం తీవ్రంగా పడుతుంది. ఇది రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకుపై తీవ్ర ప్రభావం చూపవచ్చు.కొత్త రిజర్వేషన్ల ప్రకారం వేరే అభ్యర్థులకు అవకాశం ఇస్తే, సీనియర్ నేత అయిన కోటేశ్వరరావు రాజకీయ భవిష్యత్తు ఏమిటి? ఆయన సేవలను పార్టీ ఎలా వినియోగించుకుంటుంది?

### అధిష్టానం వ్యూహం ఏమిటి?:

కోదాడ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం కోటేశ్వరరావును వేరే వార్డు నుండి బరిలోకి దింపుతుందా? లేదా ఆయన సామాజిక వర్గ బలాన్ని దృష్టిలో ఉంచుకుని గౌరవప్రదమైన ఇతర బాధ్యతలు అప్పగిస్తుందా? అన్నది వేచి చూడాలి. "పార్టీ కోసం కష్టపడిన నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉంది" అని ఆయన అనుచరవర్గం గట్టిగా వినిపిస్తోంది.

### పెటిక సామాజిక వర్గ ఆశలు:

బీఆర్ఎస్ తరహాలోనే, రిజర్వేషన్లతో సంబంధం లేకుండా జనరల్ స్థానాల్లో కూడా తమ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పెద్దపీట వేయాలని పెటిక నేతలు కోరుతున్నారు. కోదాడలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న తమను విస్మరిస్తే, ఎన్నికల ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు విశ్లేషిస్తున్నారు.రాజకీయాల్లో సామాజిక వర్గ సమీకరణాలు అత్యంత కీలకం. కోదాడలో పెటిక సామాజిక వర్గ ఓట్లు పార్టీ గెలుపోటములను శాసిస్తాయి. ఈ తరుణంలో కందుల కోటేశ్వరరావు వంటి నిబద్ధత గల నేతను కాంగ్రెస్ పార్టీ ఎలా దరిచేర్చుకుంటుందో, బీఆర్ఎస్ హయాంలో దక్కిన 4 వార్డులు మరియు చైర్మన్ పీఠం స్థాయి ప్రాధాన్యతను కాంగ్రెస్ అందిస్తేనే, ఆ సామాజిక వర్గం పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో కందుల కోటేశ్వరరావు, ఇంకా వివిధ వార్డులలో పెటిక సామాజిక ప్రాబల్యం ఉన్నటువంటి నేతలకు కాంగ్రెస్ ఇచ్చే స్థానమే ఆ పార్టీ చిత్తశుద్ధికి గీటురాయి కానుంది.ర్వేషన్ల గండం నుండి ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ఎలా గట్టెక్కిస్తుందో చూడాలి.

## వార్డు ప్రజల సంక్షేమమే నా ముఖ్య ఉద్దేశం

### 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి నరేష్

భువనగిరి,జనవరి 27 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని,10వ వార్డు హౌజింగ్,బోర్డు కాలనిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి నరేష్ ఆధ్వర్యంలో






ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్య క్రమానికి,ముఖ్య అతిధిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ లక్షల, రూ,ఖర్చు చేసి,10వ,వార్డు లో నిరుపేదలకు ఉచితంగా వైద్య శిబిరం,నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ వైద్య శిబిరం లో రోగులకు ప్రముఖ డాక్టర్ల చేత,ఉచితంగా,కంటి పరీక్షలు చేయడం కంటి అద్దాలు. అందించడం,మరియు దంత వ్యాధులకు సంబందించిన ఖరీదైనా వైద్యాన్ని అందించడం అలాగే ఎంబి బి ఎస్ మరియు జనరల్ సర్జన్ లచేత నిరు పేద రోగులకు వైద్యం అందించడం తో పాటు మెడిసిన్స్ ఇవ్వడం చాల చాలా పెద్ద ఘన కార్యమని అన్నారు.అలాగే వార్డు లో కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగకు తనకు చేతనైనా మంచి సహాయం అందించడం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఇతర ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు నిర్వహించడం చాలా శుభ పరిణామమని ఇటువంటి మంచి మనసు కలిగిన బింగి బిక్షపతి బింగి నరేష్ వారి కుటుంబ సభ్యులకు భగవంతుడి దీవెనలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గ నేను కూడ పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.అలాగే బింగి నరేష్ మాట్లాడుతు వార్డు ప్రజల అభివృద్ధి తన ధ్యేయమని మా అమ్మ నాన్న ఆశీర్వాదం తో నేను సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని నిరు పేదలకు ఖరీదైనా వైద్యాన్ని మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలను వార్డు ప్రజల దీవెనలలతో అందిస్తున్నానని అన్నారు.వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి 10వ వార్డు కౌన్సిలర్ గ భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ మెంబర్ మాజీ కౌన్సిలర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు యాదాద్రి జిల్లా యూత్ ఐకాన్ ఇల్యాస్ మొహమ్మద్,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ వార్డుఅధ్యక్షులు,అమానత్,నాయకులు ఎండీ జుబెర్,ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు..

## కుక్కల బెడదకు చెక్

### ఫణిగిరిలో కుక్కల పట్టివేత కార్యక్రమం

నాగారం,జనవరి 27 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో పెరుగుతున్న కుక్కల బెడదను నియంత్రించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కుక్కల పట్టివేత



కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజలకు మేరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ, గ్రామంలో ఇటీవలి కాలంలో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగి ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భయాందోళనకు గురవుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కుక్కల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.గ్రామ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామంలో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న గ్రామ పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లాల భాను, వార్డ్ మెంబర్స్, గ్రామ కార్యదర్శి సురేష్, గ్రామ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# వింత కోడి పిల్ల విచిత్రం

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 27: నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం పల్లికొండ గ్రామంలో గుమ్మల చిన్న బాలయ్య గృహం వద్ద కోళ్లు పెంచుతున్న క్రమంలో ఓ అరుదైన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి గుమ్మల చిన్న బాలయ్య చెందిన ఓ రైతు ఇంట్లో పెంచుతున్న కోడి నుంచి సాధారణానికి భిన్నంగా నాలుగు



కాళ్లతో కోడి పిల్ల బయటకు రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. సాధారణంగా రెండు కాళ్లతో పుట్టే కోడి పిల్లకు అదనంగా మరో రెండు కాళ్లు ఉండటంతో ఈ వింత కోడి పిల్లను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు దీనిని ప్రకృతి అద్భుతంగా భావిస్తూ చర్చించుకుంటున్నారు. పశువైద్యుల అభిప్రాయం ప్రకారం జన్యు లోపం లేదా గర్భస్థ దశలో జరిగిన మార్పుల కారణంగా ఇలాంటి అరుదైన ఘటనలు చోటు చేసుకుంటాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఆ కోడి పిల్ల ఆరోగ్యంగా ఉన్నట్టు యజమాని తెలిపాడు. ఈ ఘటన పల్లికొండ గ్రామంలో కలకలం రేపుతూ, గ్రామ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది.

# రగ్బీ జాతీయ పోటీలకు ఎంపికైన వై. లహరి

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం

నిజామాబాద్ రూరల్: జనవరి, 27 (ప్రజా జ్యోతి): సిరికొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్పిహెచ్ఎస్ చెందిన పదవ తరగతి విద్యార్థిని వై. లహరి రగ్బీ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అండర్–15 రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో




నిజామాబాద్ గర్ల్స్ జట్టు తరఫున పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించిన వై. లహరి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికై అందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని పీడీ అబ్బయ్య ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, వైస్ చైర్మన్ రామస్వామి గౌడ్, క్యాషియర్ సోప్పర్ బాలయ్య, ఉపసర్పంచ్ గ్యామ శోభన్, ప్రధానోపాధ్యాయుడు సతీష్ గౌడ్, ఆసిఫ్, దిగంబర్ తదితరులు పాల్గొని వై. లహరిని అభినందించారు. విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తే గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని వక్తలు పేర్కొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా దోంగ్లి శ్రీనివాస్ నియామకం

బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్, జనవరి 27 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా బీర్కూరు






మండలం బీర్కూర్ గ్రామానికి చెందిన దోంగ్లి శ్రీనివాస్ ను నియమించారు. పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధ గాని హరి శంకర్ గౌడ్, నిజామాబాద్ & కామారెడ్డి జిల్లాల ఇన్చార్జ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి హనుమద్లు, అలాగే కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ తాహిర్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా దోంగ్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర, జిల్లా నాయకుల సూచనలతో పాటు పార్టీ నిబంధనలను పాటిస్తూ అంకితభావంతో పనిచేస్తానని దోంగ్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# పోడు భూములు – హద్దు ఎక్కడ?

## నిజామాబాద్ రూరల్‌లో ప్రజల ప్రశ్నలు, అడవుల భవిష్యత్‌పై ఆందోళన

నిజామాబాద్ రూరల్: జనవరి, 27 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ ప్రాంతంలో పోడు భూముల పంపిణీ అంశం మరోసారి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ప్రభుత్వం ఇచ్చే పోడు భూములకు ఒక నిర్దిష్ట పరిమితి (లిమిట్) ఉండాలన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే 10 నుంచి 30 ఎకరాల వరకు వ్యవసాయ భూములు కలిగిన వ్యక్తులకు కూడా పోడు భూములు కేటాయించారన్న ఆరోపణలపై గత ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పోడు భూముల పేరిట అడవులు కనుమరుగవుతున్నాయని, గుట్టలు, చెట్లు నశిస్తే భవిష్యత్తులో మానవ జీవనమే ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఫారెస్ట్



అధికారులు హెచ్చరిస్తున్నారు. అడవులు లేకపోతే ఆక్సిజన్ కొరత ఏర్పడి జీవన వ్యవస్థ దెబ్బతింటుందని వారు స్పష్టంగా చెబుతున్నారు. నిజామాబాద్ రూరల్‌లో గత ప్రభుత్వం పోడు భూముల జాబితాను ప్రభుత్వానికి పంపిన సమయంలో ఫారెస్ట్ అధికారులు సూచించిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పంపిణీ జరగలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన నిరుపేదలు పక్కనపడిపోయారని, రాజకీయ ఒత్తిళ్లు, ప్రభావంతో భూములు పంపిణీ అయ్యాయన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు నిజంగా అర్హులకు చేరాలన్నది ప్రజల ఆకాంక్ష. కానీ పోడు భూముల విషయంలో స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల అరణ్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకపై అయినా ప్రభుత్వం పోడు భూముల పంపిణీకి స్పష్టమైన లిమిట్ నిర్ణయించి, భూమిలేని పేదలకే లబ్ధి చేకూర్చాలని, అడవుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ రూరల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోడు భూములు — పేదల జీవనాధారం కావాలా? లేక అడవుల విధ్వంసానికి మార్గమా? అన్న ప్రశ్న ఇప్పుడు నిజామాబాద్ రూరల్‌లో చర్చనీయాంశంగా మారింది.

# ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై చంద్రమోహన్

రెంజల్, జనవరి/ 27 (ప్రజా జ్యోతి): రెంజల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా భద్రతకు పెద్దపీట వేస్తూ ఆదర్శవంతమైన విధి నిర్వహణతో గుర్తింపు పొందిన రెంజల్ ఎస్సై చంద్రమోహన్ కి, 77 వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈల త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ప్రశంసా పత్రం అందుకున్నారు. పోలీస్ శాఖలో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం వంటి అంశాల్లో ఎస్సై చూపిన విశేష సేవలకు గాను ఈ గౌరవం దక్కింది. రెంజల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమాలు, చట్టసంబంధ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించిన తీరు జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. ప్రత్యేకంగా రెంజల్ మండలంలోని గ్రామాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు, రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణలో ఎస్సై కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,




ప్రజలకు చేరువగా ఉంటూ విధి నిర్వహణ చేయడం పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.
ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, చట్ట సంరక్షణలో మరింత నిబద్ధతతో సేవలు అందిస్తానని తెలిపారు. ఎస్సై ప్రశంసా పత్రం అందుకున్నందుకు పోలీస్ సిబ్బంది,పలువురు అభినందనలు తెలిపారు.

# విషపు కోరల్లో గ్రామాలు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 27 బీబీపేట మండల కేంద్రంలో ప్రజా జ్యోతి న్యూస్ టుడేతో బీబీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మాట్లాడుతూ బిక్కనూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ వద్దు అంటూ ఇచ్చిన పర్మిషన్ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలంటే పచ్చని పంట పొలాలు, పక్షుల కిలకిల రాగాలు అని చూసాం, చదువుకున్నాం, విన్నాం కానీ, అభివృద్ధి పేరుతో గ్రామాల్లో రాకాసి కంపెనీలు వెలిసి రాజ్యమేలుతున్నాయి అని వాపోయారు.కామారెడ్డి జిల్లాలో ఉపాధి లేక పొరుగు



దేశాలకు వలస వెళ్లిన రోజుల నుండి సొంత ఊర్లోనే ఉపాధి దొరుకుతుంది. అనే ఆశతో పరిశ్రమలకు అనుమతులు ఇస్తే, స్థానికులను ఆదుకోలేక, ఉపాధి అవకాశాలు లేకపోగా, ఊపిరితో ఉంటే చాలు అనే విధంగా పరిశ్రమల పనితీరు ఉందని ఆయన తెలిపారు. ఇంతకు ముందు ఉన్నా యం ఎస్ ఎన్ కంపనీ నుండి వచ్చే విష వాయువులతో వాతావరణ కాలుష్యం తో భిక్కనూరు మండలంతో పాటు చుట్టు పక్కల మండలాల గ్రామాల ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆ పరిశ్రమల వల్ల స్థానికులకు ఎటువంటి ఉపయోగం లేకపోగా, ఆరోగ్యాలు క్షీణించి ఆసుపత్రుల పాలవడం గ్రామాల ప్రజల వంతయింది.ఈ కొత్త ఫార్మా కంపెనీ పరిశ్రమకు పర్మిషన్ రద్దు చేసి పనులను ఆపే వరకు ఉపేక్షించబోమని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టి గ్రామాలను విషపు కోరల నుండి కాపాడాలని బీబీపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ డిమాండ్ చేశారు.

# బీబీపేట లో యువకుడి అదృశ్యం

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 27 బీబీపేట మండల కేంద్రంలో ఒక వ్యక్తి అదృశ్యం అయినట్లు బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే బీబీపేటకు చెందిన కొబ్బరిశెట్టి బాగాగౌడ్ 38సం. ఎల్లమ్మ ఆలయంలో కల్లు అమ్ముతుంటాడు.రోజూ మాదిరిగానే ఆదివారం రోజున ఉదయం 8.00 గం.లకు తన ఇంటి నుండి



బీబీపేట ఎల్లమ్మ గుడి వద్దకు కల్లు అమ్మడానికి వెళ్లి రాత్రి అయిన ఇంటికి తిరిగి రాలేదు. అతని కుటుంబీకులు ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదు. సోమవారం ఉదయం అతడి భార్య కొబ్బరిశెట్టి అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

# గండి తండాలో కబడి టోర్నమెంట్-2026 నిర్వహణ

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) జనవరి.27 నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మారుమూల




ప్రాంతమైన గండి తండా గ్రామ అభివృద్ధి కమిటీ( వీడిసి) ఆధ్వర్యంలో కబడ్డీ టోర్నమెంట్ –2026 ను ఘనంగా నిర్వహించారు ఈ టోర్నమెంట్ను రామా సర్పంచ్ వనిత కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. యువత చెడు వ్యసనాలకు లోన్ అవుతున్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యువతను క్రీడాల వైపు ఆకర్షించే వారి భవిష్యత్తును సానుకూల దిశలో నడిపించాలని ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలను నిర్వహించినట్లు సర్పంచ్ వనిత కుమార్ తెలిపారు ప్రభుత్వ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో క్రమశిక్షణ ఐక్యత ఆరోగ్యకరమైన జీవనశాలి పెరుగుతాయని ఆయన అన్నారు. ఈ కబడి టోర్నమెంట్ పరిసర గ్రామాల నుంచి ఈ టోర్నమెంట్లో 24 బ్యాచులు పాల్గొంటారని సర్పంచ్ కుమార్ అన్న యువత ఉత్సాహంగా పాల్గొన్నారు గ్రామస్తులు యువకులు, ప్రజాసంఖ్యలో హాజరై పోటీలను తిలకించారు విజేతలకు మొదటి బహుమతిగా(7999) రెండో బహుమతిగా (3999) ఇవ్వనున్నట్టు వనిత కుమార్ తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగమని గ్రామ పెద్దలు గ్రామస్తులు అన్నారు ముఖ్య ఉద్దేశం యువత చెడిపోకుండా కాపాడమే మా లక్ష్యం ఈ కార్యక్రమంలో బంజారా సేవాసమితి ఏఐబిఎస్ అధ్యక్షులు తుకారాం నాయక్ సహకారి. అనిల్ నాయక్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ తాండ పెద్ద మనుషులు మోతిరామ్



కారబారి. అంబర్ సింగ్ నాయక్. మోహన్ నాయక్. మోతి రామ్ నాయక్.. చందర్ నాయక్. రమేష్ నాయక్. సుధర్ నాయక్. రుక్మా నాయక్ దేవి నాయక్ లాల్ నాయక్. బంతిలాల్ నాయక్ కుమార్ నాయక్ తాండ పెద్దమనుషులు యువకులు చిన్న పిల్లలు స్కూల్ టీచర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# ఆ గుట్టను తెగ తవ్వేస్తున్నారు

భిక్కనూర్ జనవరి 27(ప్రజాజ్యోతి) : బిక్కనూరు మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామ శివారులో ఉన్న గుట్టలు గత పది సంవత్సరాల నుండి తెగ తవ్వేస్తున్నారు. ఈ గుట్టకు అనుమతులు ఎక్కడివి. అంతా జీరో, ఈ జీరో వ్యాపారంతో గుప్తా దారులు దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ఆ గ్రామంలో కొందరిని బలి పశువుల, వారి తొత్తులుగా మార్చుకొని, ఎంతో కొంత థాయిలాండ్ అప్పజెప్పి, ఆశ చూపి ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించాలని అంతరంగా పనులు చేయించుకోవడం, గ్రామస్తుల అభిప్రాయం లేకుండానే పరిమితులు లేకుండా అని గుట్టలు తెగత వేస్తున్నారు. ఇంకా తవ్వుతూనే ఉన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీనరేజీ చెల్లించే విధానం అంతా సుముఖమేనా..? లేక జీరో మాల్.. డక్కలు కొట్టడమేనా..? సీనరేజీ చెల్లించినట్లయితే ప్రస్తుతం ఎన్ని క్యూబిక్ మీటర్లకు, ఆ గుట్టకు తవ్విన లెక్కల ప్రకారం ప్రభుత్వానికి ఎంత నిధులను జమ కట్టారు. అనేది గుత్తేదారు పక్కాగా ప్రభుత్వానికి సమాచారం ఇస్తున్నారా.. ఇంత జరిగినా ఈ రహస్యాన్ని అధికారులు బట్టబయలు చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటి?



ఆ గుట్ట ఒకప్పుడు ఎంత ఉండేది ఇప్పుడు ఎంత ఉంది. దీనిపైన ప్రభుత్వ చర్యలు పట్టవా..? ప్రభుత్వానికి సీనరీ చెల్లించిన దాఖలాలు ఎక్కడ? ఒకప్పుడు ఎన్ని క్యూబిక్ మీటర్లు తవ్వుకోవాలో పర్మిషన్ ఎంత ఉందో ఆ దేవుడికే తెలియాలి. అలాంటిది వేల క్యూబిక్ మీటర్లే కాకా లక్షల క్యూబిక్ మీటర్లు కూడా తవ్వడం జరిగింది ఇంత జరిగిన అధికారులు అటువైపు కన్నీటి చూడడం లేదు. దీని వెనకాల రాజకీయ కోణం ఉందా ఉంటే అధికారులు ఏం చేస్తున్నారు. ఇలా ఈ గుట్టలు తవ్వాలంటే బాంబులు పేల్చాల్సిందే ఇలా పేల్చిన బాంబుల వలన అనేక వాయి కాలుష్యంతో దట్టమైన పొగతో ఊపిరాడక నానా రోగాలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు ముఖ్యంగా కాంక్రీట్ మిషన్ వలన డస్ట్ గాలి ద్వారా వ్యాపించి ఊపిరితిత్తులు నిండుతున్నాయి. దీని ద్వారా అస్తమ అలర్జీ శ్వాస కోస్తా వ్యాధులు అనేకం, ఇక ముఖ్యంగా దేశానికి వెన్నుముక రైతు ఆ రైతుకే వెన్నుముక లేకుండా చేస్తున్న వైనం. ఒకప్పుడు ఒక సామెత ఉండేది ఎద్దు ఏడుస్తే వ్యవసాయం పడదు రైతు ఏడిస్తే దేశం బాగుపడదు అనే నానుడి నిజమే అని చెప్పవచ్చు ఎందుకంటే ఈ యొక్క గుట్ట చుట్టుపక్కల ప్రాంతాల వ్యవసాయ బోరు మోటార్లు అండర్ వాటర్ మొత్తం కలుషితం అంతేగాక బోర్లు కూలిపోయాయి. పంటలు పండే పరిస్థితిలో లేవు నీళ్ల కోసం నానా తంటాలు పంటలు పండగ నానా యాసన పడుతున్న రైతాంగం ఇకనైనా రైతుల బాధను పట్టించుకుని అధికారులు గ్రామానికి గ్రామ ప్రజలకు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యవసాయదారులకు మేలు చేసిన వారు అవుతారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఉత్తమ సేవల అవార్డు గ్రహీత దోంగ్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు శాలువాతో ఘన సన్మానం

జుక్కల్ ఆర్సి ప్రజాజ్యోతి జనవరి 27: దోంగ్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ఉత్తమ సేవల అవార్డుకు ఎంపిక కావడం పట్ల దోంగ్లి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు



మరియు వివిధ సంఘాల ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ గారు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించడం వల్లే ఈ ఉత్తమ అవార్డు లభించిందని తెలిపారు. సన్మానానికి స్పందించిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానన్ దేశాయ్ సంగ్రామ పటేల్ శ్రీకాంత్ నగేష్ పటేల్ అప్సర్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు పేదలకు రక్షణ కవచంగా ఉండాలి డి ఎస్ పి చేతుల మీద క్యాలెండర్ ను ఆవిష్కరించిన తూకరం

నారాయణఖేడ్ జనవరి 27 (ప్రజా జ్యోతి)

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను డిఎస్పీ తమ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల తుకారం పాల్గొని మాట్లాడుతూ.....చట్టాలు పేదలకు రక్షణ కవచంగా



ఉండాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు ప్రజల్లో మరింతగా చైతన్యాన్ని కలిగించాలనే లక్ష్యంతో ఈ క్యాలెండర్‌ను రూపొందించామని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం లక్ష్యమని పేర్కొన్నారు. డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...,.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో అవగాహన పెంచుతాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు, బి ఎస్ పి అధ్యక్షులు మలికి దొడ్డి పండరి తిమ్మాపూర్ వార్డు నెంబర్ ఆనందం కెవిపిఎస్ గణపతి ప్రసాద్ , పాల్గొన్నారు.

## ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ ఖైసర్

నారాయణఖేడ్, జనవరి 27 (ప్రజా జ్యోతి)

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ (ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి) సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అబ్దుల్ ఖైసర్‌ను నియమిస్తున్నట్లు ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్దు తెలిపారు. బషీరాబాద్‌లో నిర్వహించిన ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి–2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ నియామకాన్ని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా నవోదయ సిద్దు మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ఖైసర్ సేవలు ప్రశంసనీయమని, సామాజిక సేవా రంగంలో ఆయనకు ఉన్న అనుభవాన్ని గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలని సూచించారు.

కొత్త బాధ్యతలు స్వీకరించిన ఖైసర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ చైర్మన్ నవోదయ సిద్దు, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

## మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ కుమారుడు సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ సాగర్ మహేంద్ర సోలారిస్ ఆఫీస్ ను ప్రారంభించిన గుల్లపు మచ్చేందర్

నారాయణఖేడ్ జనవరి 27 సంగారెడ్డి జిల్లా

కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామానికి చెందిన కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ కుమారుడు సివిల్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ సాగర్ మహేంద్ర సోలారిస్ ఆఫీస్ ను మంగళవారం జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ నాయకులు నారాయణఖేడ్ పట్టణంలో నూతన షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా గుల్లపు మచ్చేందర్ మాట్లాడుతూ..,..మహేంద్ర సోలారిస్ ఆఫీస్ దిన దిన నా అభివృద్ధి చెంది ఖేడ్ ప్రాంతానికే మంచి పేరు తెచ్చుకొనే విధంగ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోహిత్ ఖాన్ ,రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి,నారాయణఖేడ్ మండల మాజీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాల్లిమిట్ మాజీ సర్పంచ్ సత్యపాల్



రెడ్డి,కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గంగాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ సాగర్,సీతారాం తండ మాజీ సర్పంచ్ రాజు,అల్లపూర్ మాజీ సర్పంచ్ ఏక్నాథ్ రావు, కృష్ణాపూర్ మాజీ ఉప సర్పంచ్ మోతి, ఖానాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నర్వ బాలరాజ్, ధన్నారం మోహన్ రెడ్డి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రాజు, నారాయణఖేడ్ మున్సిపల్ 4th వార్డు పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపిక

మిరుదొడ్డి, జనవరి 27 (ప్రజా జ్యోతి):

జనవరి 10, 11 తేదీల్లో ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ఉమ్మడి మెదక్ జిల్లా బాలికల జట్టు నుంచి నిహారిక, రాధిక, గాయత్రి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అలాగే ఇదే టోర్నమెంట్‌లో మంచి ప్రతిభ కనబరిచిన బాలుర జట్టు నుంచి భరత్ కూడా తెలంగాణ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు తమిళనాడులో జరిగే జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో వీరు పాల్గొననున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పీవీ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి చేరుకోవడం ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు జాతీయ పోటీల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



## పుణ్యక్షేత్రాలు దర్శనంతో పునీతులైన భక్తులు

### మల్లికార్జున స్వామి మహానందిశ్వరుల ఉమామహేశ్వరుల జోగులాంబల దర్శనం అమోఘం

### శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులే యువతకు మార్గం

కొల్చారం ప్రజాజ్యోతి :

శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రము. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతూ నల్లమల అడవులలో కొండగుట్టల మధ్య గల శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రము. మెలికలు తిరుగుతూ, లోయలు దాటుతూ దట్టమైన అరణ్యాల మధ్య భక్తజనులను బ్రో చేందుకు వెలసిన పరమేశ్వరుని దివ్యధామం అయిన శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. స్వామి దర్శనార్థమై ప్రతి ఏటా 26 జనవరి న వెళుతున్న క్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన కొల్చారం నుండి యువత, భజన మండలి భక్తులు, ప్రజా ప్రతినిధులు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు.





నల్లమల లోతట్టు ప్రాంతమైన భౌరాపూర్ చెరువు వద్ద వెలసిన భ్రమరాంబ అమ్మ వారికి రెడ్డిరాజులు, విష్ణుకుండినులు, చాళుక్యుల కాలంలో గుడి నిర్మించినట్టు చరిత్ర చెప్తున్నది. ఆదివాసీల సోదరి భ్రమరాంబికను శివుడు వివాహం చేసుకున్నందున చెంచు గిరిజనులు శివుడిని బావగా పిలుచుకొంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. మహాశివరాత్రి రోజున పూర్వం నుంచి చెంచులే ప్రత్యేకంగా శివపార్వతులకు కల్యాణంచేసే పద్ధతి నేటికీ కొనసాగుతున్నది. ఆ కాలంలోనే ఈ ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చేవారు. శ్రీశైలంలో వెలిసిన మల్లికార్జున ఆలయం ప్రాచుర్యంలోకి రావడంతో భక్తులు శివరాత్రి సందర్భంగా అక్కడికి వెళ్తున్నారు. ఈ ఆలయంలో పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు దర్శించుకుని పూజలు చేసారని చరిత్ర చెబుతుంది. శ్రీశైల దేవస్థానాన్ని రక్షించడానికి కొందరు రాజులు ఆలయం చుట్టూ కోటలాంటి పటి ష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠములలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది. ఇంతటి మహత్తర శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు మహిళలు వెళ్లడంతో భక్తులు ప్రజలు హర్షిస్తున్నారు. ఇప్పటికే పురాతన ఆలయాలే కాకుండా నూతనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కాగా పెద్దమ్మ, తిరుమలేషు ని ఆలయాలు నూతనంగా నిర్మాణం అవుతున్నాయి. రంగంపేట ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కొ ల్చారం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లుతుంది. కొల్చారం నుండి అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లక్ష్మి నారాయణ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, చలం రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్,వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరల్ల సత్యనారాయణ, నేరల్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు,పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ,ఎండుగుల యాదగిరి,శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహాదేవ్,కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి, మహానంది, యాగంటి, జోగులాంబ వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణాకటాక్షలతో తిరిగి రాత్రికి కొల్చారం చేరుకున్నారు

## మహిళా సంఘాలకు సహకారం అందిస్తాం

### - తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి

తొగుట, జనవరి 27(ప్రజాజ్యోతి): మహిళా సంఘాల సమాఖ్య సభ్యులకు తన పూర్తి సహకారం అందిస్తానని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం తొగుట మండల మహిళా సమాఖ్య సమావేశం కు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ రెడ్డి నిర్వహించుకొనేలా ఆదేశాలు ఇస్తున్నారని, మార్కెట్ చైర్మన్ గా మహిళలకు తన వంతు పూర్తి సహకారం మండల స్థాయిలో ఉంటుందన్నారు. గతంలో మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి సహకారం తో మహిళలు మక్కల కొనుగోలులో రాష్ట్రంలోనే అత్యధికంగా తుక్కాపూర్ గ్రామ సంఘం తరపున కొనుగోలు రాబోయే రోజుల్లో అన్ని గ్రామ సంఘాల నుండి కూడా మహిళలు ముందుకు వస్తే మిగితా గ్రామాలలో వారికే మార్కెట్ సెంటర్లు ఇచ్చి అన్ని విధాలుగా సహకారం ఇస్తాం అని తెలిపారు. అంతేకాకుండా స్వయం ఉపాధి కల్పన ద్వారా ఆర్థికంగా ఎదగాలని మహిళలు ఎవరైనా ముందుకు వస్తే దుబ్బాక నియోజక





(అమర్)ని ఆహ్వానించి సన్మానించగా అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మహిళలకు అందిస్తున్న పతకాలను సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగవ్వాలని కోరుకుంటున్నారని, అందులో భాగానే మహిళలకు పెట్రోల్ బంకులు, ఎలెక్ట్రిక్ బస్సులు అందించి వారే చేసి రికార్డ్ నెలకొలపడం జరిగిందని, అంతేకాకుండా అప్పటి కలెక్టర్ స్మిత సభర్వాల్ చే అవార్డు తీసుకో వడం జరిగిందని గుర్తు చేసారు. ఇప్పుడ కూడా మహిళా సంఘాలు వడ్లు మాత్రమే కాకుండా మక్కలు కూడా కొనుగోలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు గాను ప్రభుత్వం అన్ని అవకాశాలు మహిళలకు ఇస్తుందన్నారు. ప్రస్తుతం నడుస్తున్న 12 సెంటర్లు మాత్రమే కాకుండా వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారం తో మహిళల కోసం టీ హబ్ గాని, మరేదైనా కంపెనీ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుకోవడానికి కూడా సహకారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల వివోలు అధ్యక్షులు, ఏపీఎం, సీసీ లు, అకౌంటెంట్, ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## చిన్న మాసన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణ గేట్ను అరిగే బాలేష్, ధరణి పరిశరములు క్రమబద్ధీకరించారు

రాయపోల్, జనవరి 27( ప్రజా జ్యోతి):– చిన్న మాసన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణ గేట్ కొన్ని సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉండడం వల్ల గ్రామ యువకులు అరిగే బాలేష్, ధరణి పరశురాములు ముందుకు వచ్చి పాఠశాలకు ప్రహరీ గోడకు గేటును క్రమబద్ధీకరించారు గత కొన్ని సంవత్సరాల నుండి పాఠశాలకు గేటు లేక పశువులతో పాటు,వీధి కుక్కలతో తీవ్ర అవస్తలు ఎదుర్కోవడంతో పలు మార్లు అధికారులకు చెప్పిన పలితం లేకుండా పోయింది ,దీన్ని గమనించిన స్థానికులు అరిగే బాలేష్,దర్ని పరిశరములు మాట్లాడుతూ తమ పిల్లలు అదే స్కూల్ లో చదువుతున్నారని అలాగే గతంలో మేము కూడా ఇదే స్కూల్ లో విద్యనభ్యసించమని ఇప్పుడున్న ఈ గేట్ లు మేము చదువుకున్న

టైమ్ లో వేసినవని దాదాపు ఇరవై సంవత్సరాలు అవుతుందని అందుకే పాడయ్యాయని గమనించి మాకు తోచిన సహాయం చేస్తామని హామీ ఇచ్చి అతి తక్కువ టైమ్ లో బాగుచేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దూరి శ్రీకాంత్ ,ఉపాధ్యాయురాలు కళ్యాణి గారు మాట్లాడుతూ మా పాఠశాలకు సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారిని శాలువా కప్పి సన్మానించారు.అలాగే ప్రతి ఒక్కరు దీన్ని పరిగణలోకి తీసుకొని గ్రామ అభివృద్ధి,అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రభుత్వ బడులను సుందరీకరణ చేయాలని 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారిని శాలువా కప్పి సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు మెంబర్లు,పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలి

సిద్దిపేట, జనవరి 27 ,( ప్రజా జ్యోతి):

యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కే హైమావతి సూచించారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్దిదారులకు ఎంచుకున్న రంగంలో ఆరు రోజుల పాటు శిక్షణతో పాటు రోజు వారి వేతనం అందిస్తామని, అనంతరం సర్టిఫికెట్లు, బ్యాంకు రుణాలు కూడా కల్పిస్తామని తెలిపారు. సెట్విన్ కేంద్రంలో కంప్యూటర్, హోటల్ మేనేజ్‌మెంట్, టెక్నికల్, భవన నిర్మాణం, మహిళా ఆధారిత కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మహిళలకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్, నిర్మాణ రంగాల్లో మంచి అవకాశాలున్నాయని, యువత ఈ కోర్సులను వినియోగించుకోవాలని కోరారు. నైపుణ్యంతో శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సెట్విన్ ట్రైనింగ్ అధికారి అమీనా భాను, జిల్లా మేనేజర్ శ్రీనివాస్, ఎల్డీఎం హరిబాబు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ దుల్షాన్ సింగ్ బీస్ట్, డిపిఎంయు శిరీష, నవీన్ కుమార్ తదితరులు



పాల్గొన్నారు.

## భక్త ప్రపత్తులతో కొల్చారం భక్తుల ఆధ్యాత్మిక యాత్ర పూర్తి

### పుణ్యక్షేత్రాల దర్శనంతో పునీతమైన భక్తులు

నర్సాపూర్/మెదక్ జనవరి 27 (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రానికి చెందిన భక్తుల ఆధ్యాత్మిక యాత్ర భక్తి పారవశ్యం మధ్య విజయవంతంగా ముగిసింది.



గ్రామస్థుడు జూలకంటి నాగేందర్ కండక్టర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో గ్రామం నుండి 34 మంది భక్తులు ఒక బృందంగా కలిసి రెండు రోజుల పాటు సాగించిన ఈ పుణ్యక్షేత్రాల పర్యటన మంగళవారం ప్రశాంతంగా పూర్తయింది. ఆధ్యాత్మిక వైభవం మొదట ఆంధ్రప్రదేశ్‌లోని సుప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం చేరుకున్న భక్తులు, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రకృతి రమణీయతకు నిలయమైన మహానంది క్షేత్రాన్ని, పెరిగే నందిగా ప్రసిద్ధి గాంచిన యాగంటి ఉమామహేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్ర చివరిలో అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడంతో తమ యాత్ర సంపూర్ణమైందని భక్తులు తెలిపారు. ఈ తీర్థయాత్రలో కొల్చారం గ్రామస్థులు అశోక్ గౌడ్, సార సుదర్శన్, రాజిరెడ్డి స్వామిల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, నాగభూషణం, రామకృష్ణ గౌడ్,ఆర్కేల నాగరాజు, లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గప్రసాద్ గౌడ్, కమ్మరి కృష్ణ మూర్తి, ఆగమయ్య, రాములు, చింతల రామానుజం, భరత్ గౌడ్, వనమాల అనిల్, పార్తి గారి శేఖర్, వడ్డే రాజు,ఆశన్న గారి అంజయ్య, నేరల్ల సత్యనారాయణ, నేరల్ల మల్లయ్య, నాగరాజు స్వామి, సంజీవ్ రావు, ఆకుల సిద్దిరాములు, పాంద్ర శ్రీనివాస్, లంబాడి శ్రీను, గంధం కృష్ణ, ఎండుగుల యాదగిరి, శ్రీధర్ గౌడ్, మ్యాదరి సత్యనారాయణ, తెనుగు సహాదేవ్, కోటయ్య, సంగయ్య, చాకలి శ్రీను పుణ్యక్షేత్రాలను దర్శించుకొని టూర్ ను ముగించుకొని భగవంతుని కరుణాకటాక్షలతో తిరిగి రాత్రికి కొల్చారం చేరుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట, జనవరి 27 , (ప్రజాజ్యోతి) :

జిల్లాలోని చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో



జరిగే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులకు ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించనున్న రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామినేషన్ స్వీకరణ, పోలింగ్ బూత్ ఏర్పాటు, ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై మాస్టర్ ట్రైనర్లు అందించే శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అందించిన ఎన్నికల కరదీపికలోని మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రతి రిటర్నింగ్ అధికారి ఎలక్షన్ కరదీపికను ఒక భగవద్గీతలా భావించి పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో ఎలక్టోరల్ రోల్ కీలకమని అన్నారు. సమర్థవంతమైన శిక్షణ పొందుతూ పూర్తి నిబద్ధతతో పనిచేసి మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## సమన్వయంతో విధులు నిర్వహించాలి

సిద్దిపేట, జనవరి 27, (ప్రజా జ్యోతి):

నోడల్ అధికారులు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి సూచించారు

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలకు నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు ఆమె తెలిపారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా



ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికలను పారదర్శకంగా, తప్పుల్లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. షెడ్యూల్ విడుదల అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ , మ్యాన్‌పవర్, శిక్షణ, బ్యాలట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక అంశాలకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ నాగరాజమ్మ, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీసీఈఓ రమేష్, డిపిఆర్ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- గోపాల్ పూర్‌లో డ్వాక్రా భవనం నిర్మాణానికి భూమి పూజ
- అన్ని సంక్షేమ పథకాలు మహిళలకె



**పెద్దేముల్ జనవరి 27 ప్రజా జ్యోతి :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ చేరేలా కృషి చేస్తానని చెప్పారు. రూ 10 లక్షల రూపాయల యం జీ ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నూతన డాక్రా భవనాన్ని నిర్మించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం గ్రామ అధ్యక్షురాలు లక్ష్మి, వార్డు సభ్యుడు రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు యువకులు ప్రజలు ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు రాదు చేయాలని ఫిబ్రవరి 12 తేదిన జరిగే సమ్మె నోటిస్

– ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ జనవరి 27(ప్రజా జ్యోతి) :** కార్మిక వ్యతిరేక లేబర్ కొడ్లు రాదు చేయాలనీ పారిశ్రమిక వివాదల చట్టం, 1947 లోని సెక్షన్ 22లోని సబ్–సెక్షన్ (1) నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెకు సంబందించిన నోటిస్ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో నిజంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షబ్బీర్ అలీకి సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ 21 నవంబర్ 2025న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు సంబందించిన నోటిఫికేషన్ తక్షణమే రాదు చేయాలని, వాటి స్థానములో 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని వారు డిమైండు చేశారు. అదే విధంగా వేతనలా కోడ్ 2019, పారిశ్రమిక సంబందాల కోడ్ 2020, వృత్తిపారమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ 2020, సామజిక భద్రత కోడ్ 2020లలో కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక హక్కులను నిరుగారుస్తున్నారు. కనుక వాటి వెంటనే రాదు చేయాలని ఫిబ్రవరి 12వ తేదీన సమ్మె చేస్తున్నాము అన్ని, కనుక కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గోని జయప్రదం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆశీ. యాదయ్య, బక్క మల్లేష్, పొన్నాకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న్ మెంట్



**శేరిలింగంపల్లి,జనవరి 27 (ప్రజాజ్యోతి):** మియాపూర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్న్ మెంట్ నిర్వహించాడు. ఫైనల్ పోటీలో మక్త వారియర్స్ కెప్టెన్ జె. శ్రీధర్ వర్సెస్ మక్త లెజెండ్రీ కెప్టెన్ కే నాగులు మధ్య పోటీ జరుగగా మక్కా లెజెండ్ కే నాగులు టీమ్ గెలుపొందింది.. పోటీలో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు, గెలుపొందిన టీం కు ట్రోఫీ అందజేశారు. యువత క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడల వల్ల ఏకాగ్రతతో పాటు శరీరదార్ఢ్యం కూడా పెరుగుతుందనీ గణేష్ ముదిరాజ్ తెలిపాడు. జాజరవు శీను పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 27 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని బీరప్ప టెంపుల్ సమీపంలో ఉన్న బస్తీలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, మురుగుకాల్వలు సరిగా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాల సమయంలో వరదనీరు రోడ్లపై పారుతూ.. తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉండేదని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతుండేవారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయనున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.పనులు నాణ్యతగా చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేసి అండర్?గ్రౌండ్? డ్రైనేజీ ద్వారా మురుగునీరు, వరద నీరు వెళ్లేలా చేయాలని సూచించారు. ఆ తరువాత సీసీ రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో చర్చించి వేయిస్తానని హామీ.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, కుమార్, కొండల్ రావు, బస్వరాజ్, నరసింహ రెడ్డి, మాలాద్రి, దానియల్, రాజు, కృష్ణ వేణి, వరలక్ష్మి, వాటర్ వర్క్స్ సిబ్బంది స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# 23వ వార్డులో దొరశేటి సత్యమూర్తి గెలుపు ఖాయం!

- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బదిరిలో
- గత ఎన్నికలలో ఓటమిపాలైన సత్యమూర్తికి వార్డు ప్రజలు పట్టం కట్టనున్నార!
- ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



**తాండూరు, జనవరి 27 ప్రజా జ్యోతి :** ఈనెల 11న జరగనున్న తాండూరు మున్సిపల్ ఎన్నికలలో 23వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొరశేటి సత్యమూర్తి గెలుపు ఖాయం అని తెలుస్తుంది. తాండూరు పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ స్థానానికి జరుగనున్న సాదరణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉండెందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే కనిపిస్తుంది. గత వారం రోజులుగా వార్డు ప్రజలతో మమేకమై తనకంటూ ఓ ముద్ర వేసుకునే పనిలో పడ్డారు సత్యం. వార్డు ప్రజలతో సన్నిహితంగా ఉంటూ స్థానిక ప్రజలకు అవసరమైనప్పుడు సహాయం చేసే వ్యక్తిగా పని చేస్తాడనే నమ్మకం వార్డు ప్రజలు పెట్టుకున్నారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైన దొరశేటి సత్యమూర్తికి వార్డు ప్రజలు ఎలాగైనా పట్టం కట్టాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తుంది.

ఇదివరకు మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహించిన నాయకులు ఎవరు కూడా వార్డు అభివృద్ధి పట్ల దృష్టి పెట్టిన దాఖలాలు లేవనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం అందులో తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి సంపూర్ణ మద్దతు ఉండడంతో సత్యమూర్తి గెలుపును ఎవరు ఆపలేరని ప్రచారం జోరుగా సాగుతుంది. వార్డును అన్నివిధాలా అభివృద్ధి చేయాలంటే సత్యమూర్తి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారు. గత ఎన్నికలలో ఓటమిపాలైన సత్యమూర్తికి ఈ ఎన్నికలు కలిసి వస్తాయనే ప్రచారం జోరుగా సాగుతుంది.

## ఘనంగా కోటపల్లి మండల ఆర్‌యూపీఎస్ టీఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



- భాషాభ్యాసం విద్యార్థుల్లో ఎంతో మార్పును తీసుకువస్తుంది
- భాషాభివృద్ధి వలన విద్యార్థుల వికాసం మెరుగు పడును–ఎంఈఓ చంద్రప్ప

**కోటపల్లి, జనవరి 27(ప్రజా జ్యోతి) :** కోటపల్లి మండల కేంద్రంలో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్ మండల శాఖ 2026 నూతన క్యాలెండర్?ను ఎంఈఓ చంద్రప్ప, ఎంపీడీవో హేమంత్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రప్ప మాట్లాడుతూ విద్యార్థులలో భాషా నైపుణ్యాలను పెంచడం వల్లన వారు మరింత అభివృద్ధి సాధించగలరని పేర్కొన్నారు. జాతీయ భాష హిందీ , మాతృభాష తెలుగులో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో భాషా ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేస్తున్నారని, విద్యార్థులలో భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు జిల్లా సహ అధ్యక్షులు ఎర్రవల్లి రవి, జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ సమన్వయంతో జరిగిన ఈ యొక్క ఆర్ యూపీపీ కి మండల బాధ్యులు కీలక పాత్ర పోషించారు. మండల అధ్యక్షురాలు ఫాతిమా బేగం, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కోశాధికారి నవీన్ రాజ్ కుమార్ నేతృత్వంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు వెంకటేశం, ఎన్.శ్రీనివాస్, ఎ.తిరుపతి, కోటపల్లి పాఠశాల ఉపాధ్యులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, మల్లేశం, మోహన్, అంజయ్య, తిరుమలయ్య, యాదవరెడ్డి, శివప్రసాద్, ఎల్లేష్ కుమార్,వెంకట నరసింహ రెడ్డి, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి గణపతి దేవాలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్టకు రూ.1,51,000 వేల విరాళం అందజేత

- ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు
- సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా ఉంటాయని సామాజిక కార్యకర్త పుప్పాల అజయ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని ఛత్రినాక లోగల శ్రీ శక్తి గణపతి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన ప్రధాన విగ్రహానికి దివంగత పుప్పాల పరమేశ్వరరావు జ్ఞాపకార్థం సతీమణి ప్రమీల దేవి కుటుంబ సభ్యులతో కలిసి ఛత్రినాక వ్యవస్థాపక అధ్యక్షులు పసునూరి పురుషోత్తం చారి, పుప్పాల రఘు, ప్రధాన కార్యదర్శి, రాకేష్ షిండే, కోశాధికారికి రూ.1,51,000 వేల విరాళాన్ని అందజేశారు. అనంతరం పుప్పాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆలయాలకు విరాళం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, నిరుపేదలకు చేయూత నిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల జ్యోతి, పుప్పాల అనిల్ కుమార్, పుప్పాల అశ్విన్, పుప్పాల ఆదర్శకుమార్, బంటి పుప్పాల, మిఖిల్ పుప్పాల, మనవాళ్లు, మనవరాళు ,, కుంట అరవింద్ ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు.

## ఓసి- జెఎసి-ఈడబ్లుసి శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు

- నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ
- ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా విజయవంతం చేయాలని పిలుపు




**శేరిలింగంపల్లి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :** ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులయ్యారు.మదినగూడ లోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి వినోద్ రావుకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓయూ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల జరిగిన వరంగల్ సింహగర్జనను భారీ విజయవంతం చేసిన ఓసిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావుని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నిర్ణయించడం కావాలి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ.. 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశానని అన్నారు. హైదరాబాద్ కి వచ్చాక తన మిత్రుడు ప్రస్తుత కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు దగ్గర అయ్యానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ్ =  పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత గ్రేటర్ సేవాదళ్ చైర్మన్ గా సేవలందించాలని తెలిపారు. అదేవిధంగా మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ గా ఆలయ పునర్నిర్మాణం లో కీలక భూమిక పోషించానని అన్నారు.ఈ క్రమంలోనే నా పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యూఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం నన్ను రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షుడిగా తీసుకొని శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు.నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసి కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఓసీలలో 10% మాత్రమే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్నారని మిగిలిన 90 శాతం మంది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడిన ఓసి వర్గాల్లోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి హక్కుల కోసం పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓ సి జె ఎస్ సి మహా ధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్ సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకే అంకితం సేవకు అవకాశం ఇవ్వండి

– కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎరుకల శంకరయ్య



**చేవెళ్ల, జనవరి 27 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీకే తమ కుటుంబమంతా అంకితమయ్యామని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, న్యాయవాది ఎరుకల శంకరయ్య కోరారు. సోమవారం ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ.. గత 68 సంవత్సరాలుగా తన తాత భీమయ్య, తండ్రి విఠలయ్యలతో పాటు తాను కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ వచ్చామని తెలిపారు. పార్టీని నమ్ముకొని కష్టకాలల్లో కూడా వెన్నంటే నిలబడి పని చేశామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండి పోరాడినట్టు చెప్పారు. ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీగా అభివృద్ధి చెందడం, 17 వ వార్డు ఎస్టీ రిజర్వేషన్?గా మారడం ఆనందకరమని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి 17 వ వార్డు నుంచి అవకాశం కల్పిస్తే అందరి సహకారంతో విజయం సాధిస్తానని తెలిపారు. 17వ వార్డులో పోటీ చేసేందుకు తగు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే వార్డు పరిధిలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తనకు ఉందన్నారు. వార్డు సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎరుకల శంకరయ్య స్పష్టం చేశారు.

## ఎంఆర్వోను సన్మానించిన దేవరంపల్లి సర్పంచ్



**చేవెళ్ల, జనవరి 27 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన బచ్చం గారి మనీలా నరహరి రెడ్డి సోమవారం చేవెళ్ల తహసిల్దార్ (ఎంఆర్వో) కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్?ను శాలువతో సన్మానించారు. అనంతరం తహసిల్దార్ కృష్ణయ్య నూతన సర్పంచ్?కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరంపల్లి ఉప సర్పంచ్? మున్నూరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ విద్యుత్ ఉప కేంద్రం చుట్టూ రక్షణ కంచె నిర్మించండి



**తలకొండపల్లి జనవరి27 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ విద్యుత్ ఉప కేంద్రం చుట్టూ రక్షణ కంచె నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.విద్యుత్ ఉప కేంద్రం అనేది పవర్ గ్రిడ్ నుండి అధిక వోల్టేజ్ విద్యుత్?ను స్వీకరించి,ట్రాన్స్?ఫార్మర్ల ద్వారా తక్కువ వోల్టేజ్?కు మార్చి గృహ,వ్యవసాయాలతో పాటు ఇతరేతర కార్యాలయాలకు సరఫరా చేసే కీలకమైన కేంద్రం.ఈ విద్యుత్ ఉప కేంద్రం చుట్టూ రక్షణ కంచె లేకపోవడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.రక్షణ కంచె లేకపోవడం వలన ట్రాన్స్?ఫార్మర్లకు పది మీటర్ల దూరంలో ప్రజల నివాస గృహాలు ఉన్నాయి.ప్రజలతో పాటు,పాడి పశువులు జంతువులకు హాని జరిగే అవకాశం ఉంది కాబట్టి అధికారులు,నాయకులు చొరవ తీసుకుని వెంటనే వెల్జాల్ విద్యుత్ ఉప కేంద్రం చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రెండేళ్లలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి శూన్యం

## – మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (ప్రజా జ్యోతి)
గత రెండేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి రెండు రూపాయల అభివృద్ధి కూడా తీసుకురాలేదని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం కరీంనగర్ నగరంలోని తొమ్మిదవ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. కోతి బొమ్మ చౌరస్తా నుంచి డివిజన్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, జై కేసీఆర్... జై బీఆర్ఎస్... కారు గుర్తుకు ఓటేద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ పార్టీల పాలనలో తెలంగాణ రాష్ట్రం నలభై, యాభై ఏళ్ల పాటు దరిద్రాన్ని అనుభవించిందన్నారు. ఈ రెండేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగరానికి ఒక్క రూపాయి అభివృద్ధి నిధులు కూడా తీసుకురాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను తమే తెచ్చినట్టు చెప్పుకుంటూ ఫోటోలు దిగడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏంటో, గత రెండేళ్లలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన విధ్వంసం ఏంటో విజ్ఞులైన ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్ల దరిద్రానికి స్వాగతం పలికినట్టేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నా, మన పిల్లలు ఉన్నతంగా ఎదగాలన్నా బీఆర్ఎస్ పార్టీకే ఓటేయాలని ప్రజలను కోరారు.
అబద్ధాల హామీలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, ఆడబిడ్డలకు స్కూటీతో పాటు రూ.2,500 భృతి వంటి అనేక హామీలు ఇచ్చి ప్రజల్లో ఆశలు రేపి, అధికారంలోకి వచ్చాక వాటిని మరిచి నిరంకుశ పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. రెండేళ్లలో చేయని అభివృద్ధిని మూడేళ్లలో ఏం చేస్తారని ప్రశ్నించారు.
కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కరీంనగర్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసినట్లు గుర్తు చేస్తూ, మళ్లీ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడితే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు జంగిలి లత, ఐలెందేర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు మర్రి భావన–సతీష్, దిండిగాల మహేష్, గందె మాధవి–మహేష్, నలువాల రవీందర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్, మీడిదొడ్డి నవీన్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (ప్రజా జ్యోతి)
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లు, కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్



ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించిన వారు, డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం, వెళ్లే మార్గం వేరువేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల టౌన్, జనవరి27,(ప్రజాజ్యోతి)
దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 2026 జనవరి 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ



బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు, యాళ్ళ అమర్నాథ్ రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం, రాపర్తి నరసయ్య, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల గొంతుకకు ప్రతీకగా ప్రజా జ్యోతి

## మేడిపల్లి ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## ఎస్సై శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల

మేడిపల్లి జనవరి 27 (ప్రజా జ్యోతి)
ప్రముఖ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక సమాజంలో జరుగుతున్న సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతోందని అన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ఆ బాధ్యతను ప్రజాజ్యోతి సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు పత్రిక భవిష్యత్తులో మరింత ప్రజాహిత కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాత్రికేయులు ఆంజనేయులు,ప్రవీణ్ రావు,వజ్ర లింగం,ప్రేమ్,రమేష్,అనిల్,వేణుపాల్గొన్నారు.

# వేములవాడ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం.

వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి).
వేములవాడ,పట్టణంలోమంగళవారం,రోజునవేములవాడ,పట్టణ,మునిసి ప ల్ఎ న్నిక ల , విజ య , స ంక ల్ప స మావేశ ం, జ రిగింది. ఇట్టికార్యక్రమంనకు,ముఖ్యఅతిథిగామాజీమంత్రి,రాజన్నసిరిసిల్లజిల్లా,మున్సిపల్,బి.జె.పి.ఎన్నిక ల, కన్వీనర్,ఇనుగాల.పెద్దిరెడ్డి హాజరయ్యారు.... ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, కుమ్మరి శంకర్, బండ.మల్లేశం,రేగుల.మల్లికార్జున్,చంటి.మహేష్, సిరికొండ.శ్రీనివాస్, లింగంపల్లి.శంకర్, బీజేపీ పార్టీఅభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు,పాల్గొన్నారు.



# మోగిన నగారా..

- మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నేటినుండి నుంచి నామినేషన్లు
- ఫిబ్రవరి 11న పోలింగ్ – 13న కౌంటింగ్
- రాజకీయ వేడి పెంచనున్న మున్సిపల్ సమరం

కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ విడుదలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేటి నుండి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. జనవరి 31తో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) నిర్వహించనున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లు, చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది.

నామినేషన్ల ఏర్పాట్లపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ పరిశీలన
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లను పరిశీలించారు.

వచ్చే మార్గం – వెళ్లే మార్గం వేరు: కలెక్టర్ ఆదేశాలు
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ,అభ్యర్థులు వచ్చే మార్గం, వెళ్లే మార్గం వేరువేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని సూచించారు.

పటిష్ట పోలీస్ బందోబస్తు నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

రసవత్తరంగా మారనున్న రాజకీయాలు మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో వేడి మొదలైంది. కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల దశ నుంచి ప్రచారం వరకు రాజకీయ సమరం మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పత్రాలు

చొప్పదండి ,జనవరి 27 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణ కేంద్రం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు చొప్పదండి పట్టణం లో అర్హులైన 168 మంది



లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఆద్వర్యం లో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,నాయకులు వొళ్ళల కృష్ణహరి, మునిగాల చందు,నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధ తిరుపతిని గెలిపిస్తే 13వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తాం

## పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ జనవరి 27 ( ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతిని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే, 13వ వార్డును మరింత సమగ్రంగా అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.
సోమవారం 13వ వార్డులో వివిధ నూతన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేస్తూ ప్రతి వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని అన్నారు.
13వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతికి అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సిద్ధ తిరుపతి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సిద్ధ తిరుపతి తండ్రి సిద్ధ కనకయ్యతో తనకు ఎంతో కాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, అదే సేవాభావాన్ని కుమారుడు సిద్ధ తిరుపతి కూడా కొనసాగిస్తాడని తెలిపారు.
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సుల్తానాబాద్ పట్టణానికి మరింత నిధులు తీసుకొచ్చి అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. 13వ వార్డు ప్రజలు ఆలోచించి ఓటు వేసి సిద్ధ తిరుపతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సుల్తానాబాద్‌లో ఫిబ్రవరి 2,3న సీఎం కప్ క్రీడా పోటీలు....

సుల్తానాబాద్,జనవరి 27 (ప్రజా జ్యోతి):
ఈ నెల 28 నుంచి 30 తేదీల వరకు నిర్వహించాల్సిన మున్సిపాలిటీ,మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అనివార్య



కారణాలవల్ల వాయిదా పడినట్లు మండల విద్యాశాఖ అధికారి రాజయ్య తెలిపారు. వాయిదా పడిన ఈ క్రీడా పోటీలను ఫిబ్రవరి 2, 3 తేదీలలో మున్సిపాలిటీ, మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సీఎం కప్ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రసాద్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, సరోజ, వెంకటేష్, సత్యం, శివ, అజ్జు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.

వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి).
వేములవాడ,పట్టణం,కొనయ్యపల్లి, 13వవార్డు, పరిధిలో దాదాపు 300 మందితో బిజెపి పార్టీలో చేరిన శ్రీలత,సుదర్శన్ కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపి గూటికి చేరినారు... కండువాకప్పిపార్టీలోకి,ఆహ్వానించిన,జిల్లాఅధ్యక్షులురెడ్డబోయిన.గోపి...ఇట్టి కార్యక్రమంలోవేములవాడ, కాంస్టెన్సీ ఇంచార్జి, వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా, బీజేపీ ఎన్నికల కన్వీనర్ పెద్దిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు, రాపెల్లి. శ్రీధర్,బీజేపీ, సీనియర్, నాయకులు, అల్లాడి. రమేష్,బండా.మల్లేశం,కొనయ్యపల్లిగ్రామప్రజలు,పాలుగొన్నారు..



# ఆదరించండి... ఆశీర్వదించండి...

## రంగంపల్లి 10వ వార్డు అభివృద్ధికై బిఆర్ఎస్ అభ్యర్థి

## కేదం వెంకట వరలక్ష్మి-కిషోర్ జోరుగా ప్రచారం



పెద్దపల్లి జనవరి 27 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి పదో వార్డును సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కేదం వెంకట వరలక్ష్మి –కిషోర్‌లు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఆదరించి, ఆశీర్వదించి తమను గెలిపించాలని అభ్యర్థులు కోరారు.
పదో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తూ అభ్యర్థులు ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా కేదం వెంకట వరలక్ష్మి కిషోర్ మాట్లాడుతూ... "ప్రజలే మా బలం. ప్రజల సమస్యలే మా అజెండా. మమ్మల్ని గెలిపిస్తే రంగంపల్లి పదో వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతాం. ప్రతి కాలనీలో అవసరమైన సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా తమ తండ్రి రామస్వామి, తల్లి మీరాబాయి కే.ఎన్. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తూ, అనేక కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రజలతో ఉన్న సన్నిహిత అనుబంధం, సేవాభావం తమ రాజకీయ ప్రయాణానికి బలమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా సేవలందిస్తామని హామీ ఇచ్చారు.

# తిమ్మాపూర్ లో సత్యసాయి ప్రచారం రథానికి స్వాగతం పలికిన భక్తులు. ...

ఎల్లారెడ్డిపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి సత్యసాయి సేవ ప్రచార రథం తిమ్మాపూర్ భక్తులకు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు .పుట్టపర్తి సత్యసాయి సేవాసమితి వారిచే వంద సంవత్సరాలు జయంతి భాగంగా గంభీరావుపేట్ ఎల్లారెడ్డిపేట సిరిసిల్ల తంగళ్ళపల్లి మీదుగా ప్రతి గ్రామంలో భక్తులకు ప్రచారం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఎల్లారెడ్డిపేట ముఖద్వారం తిమ్మాపూర్ వద్ద స్వాగతం పలికినట్టు తిమ్మాపూర్ హనుమాన్ భక్త



సేవా సమితి గ్రామ సర్పంచ్ సుభాష్ ఉపసర్పంచి దేవేందర్ వార్డు సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు వారికి సత్యసాయి ఫోటోలు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, జనవరి 27 ప్రజా జ్యోతి: ముఖ్యమంత్రి కప్–2026 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల



పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభవెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ నెల 30 న బాలుర, 31 న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పీఈటీలు అన్నపూర్ణ, రామకృష్ణ. సోడెపొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో బైరు మల్లీశ్వరి

టేకులపల్లి,జనవరి 27,ప్రజాజ్యోతి: టేకులపల్లి మండలం కొత్త తండా(జి), చంద్రు తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం మండల పరిషత్



అభివృద్ధి అధికారి కుమారి బైరు మల్లేశ్వరి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ తో పని చేస్తున్న కూలీలు మాట్లాడుతూ దినసరి వేతనం రోజుకు రూ 307/– పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త తండ జి.సర్పంచ్ తారాచంద్ , చంద్రు తండా గ్రామ సర్పంచ్ సంతోషి, ఏ పీ ఓ కాళంగి శ్రీనివాస్, కార్యదర్శులు రజిత, కృష్ణ చైతన్య,సాంకేతిక సహాయకులు స్వప్న, వెంకటరమణ, క్షేత్ర సహాయకులు బాలాజీ, శిరోమణి మేట్ లు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థితిగతులు, పథకాల అమలుపై శిక్షణ

టేకులపల్లి,జనవరి27,ప్రజాజ్యోతి: మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామాన్ని ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీ సెస్, మిలటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ శిక్షణ అధికారులు ఆనంద్ కుమార్,తుషార్ చౌదరి, మహేంద్ర



పోర్వాల్, రంజన్ కిషోర్, నీరజ్ కుమార్ శర్మ, సుమిత్ మీనా లు మంగళవారం సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరు, జీవన విధానాలపై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈనెల 28 వరకు గ్రామంలో ప్రతి అంశాన్ని తెలుసుకొని నివేదికలు తయారు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి,ఎంపీ ఓ గణేష్ గాంధి, ఏపీవో శ్రీనివాస్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ బానోత్ పుల్ బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, హౌసింగ్ ఏఈ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లఖన్,చింతలంక పంచాయతీ కార్యదర్శి రుబీనా, మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ పార్వతి, ఏఈఓ శ్రావణి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు డిఎస్పి గా వెంకన్న బాబు

ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి: ఇల్లందు డిఎస్పీగా యు. వెంకన్న బాబును నియమిస్తూ మంగళవారం పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తరులను జారీ చేశారు. గత 2 రోజుల క్రితం ఇల్లందు డిఎస్పీగా సారంగపాణిని నియమించడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారులు మరోమారు ఇల్లందు డిఎస్పి గా ఇంటిలిజెన్స్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న యు వెంకన్న బాబును బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నూతన డిఎస్పీగా యు వెంకన్న బాబు మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో



బాధ్యతలను స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లి నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏ.ఐ. డిజిటల్ విద్యను అందించే సదుద్దేశంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ కు తమ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పాల్గొనటం పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంతో పాటు కళాశాల విద్యార్థులకు స్కేల్ అప్ ఇంటర్న్షిప్ ఇరువురికి ఉపయోగకారిగా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దినట్లు తెలిపారు.జె.యన్.టి.యు హైదరాబాద్ రిజిస్ట్రార్ సూచన మేరకు తమ కళాశాలకు ఖమ్మం జిల్లాలోని కె.జి.బి.వి. ఖమ్మం రూరల్, జడ్.పి.హెచ్.యస్.సింగరాయపాలెం,టి.యస్.ఆర్.ఈ.ఐ.యస్, ఎన్కూర్,టి.జి.యమ్.యస్.కారేపల్లి 4 పాఠశాలలను అప్పగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు 8 మంది విద్యార్థుల చొప్పున కేటాయించామని మరో ఇద్దరిని అదనంగా కలిపి మొత్తంగా 34 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టుకు పంపించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ఆయా పాఠశాలలో ఏ.ఐ. మరియు డిజిటల్ లెర్నింగ్ విధానాలపై విద్యార్థులకు నెల



రోజుల పాటు శిక్షణలు అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.అన్న – అక్క గా తమ కళాశాల విద్యార్థులు మెంటర్స్ గా వ్యవహరిస్తూ విద్యార్థులకు ఏ.ఐ.టూల్స్, ఈలెర్నింగ్, డిజిటల్ విద్య పై శిక్షణను అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తమ విద్యార్థుల పనితీరు పై ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు రిపోర్టును అందిస్తారని తెలిపారు. వారానికి 4 సెషన్స్ చొప్పున 4 వారాలకు 16 గంటల కోర్సును అందించారని తెలిపారు. చివరిగా ఈ ప్రాజెక్టుకు సంబందించిన రిపోర్టును అందిస్తారని తెలిపారు.తమ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచడంతో కలెక్టర్ ప్రత్యేకంగా అభినందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ చార్జిలు నూనె సరిత,యస్.డి.పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి.శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మునిసిపల్ ఎన్నికల నిర్వహణ

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

### మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర





ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అదనపు కలెక్టర్లు,పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఒ లు, ఎపిఒ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా



పాటించాలని,ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు,నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా,నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, కల్లూరు, మధిర, వైరా, సత్తుపల్లి పరిధిలో 117 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఒ లు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా,డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, ఆర్టీఓ జగదీష్, డిసిఓ గంగాధర్,మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సరిపడ మందులు అందుబాటులో ఉన్నాయి

### ప్రభుత్వ హస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్.రామారావు

నేలకొండపల్లి, జనవరి 27 ప్రజా జ్యోతి : జిల్లా లోని అన్ని ప్రభుత్వ హస్పిటల్స్ లో అవసరమైన మందులు



అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీయంఅండ్ హెచ్ ్వ) డాక్టర్.డి.రామారావు పేర్కొన్నారు. మండలం లోని చెరువు మాధారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన పేషంట్స్ ను సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న షెడ్ పనులను పరిశీలించారు. నేలకొండపల్లి నుంచి పీహెచ్సీ ని చెరువుమాధారం కు తరలించిన తరువాత సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన తాత్కాలిక మరమ్మతుల గురించి చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు....జిల్లాలో ప్రభుత్వ హస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి లో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రోగులకు మందుల కొరత లేదన్నారు. చెరువుమాధారం పీహెచ్సీ ని కొత్తగా ఏర్పాటు చేసిన తరువాత ప్రతీ రోజు 60 మంది కి పైగా పేషెంట్స్ వస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల వైద్య సేవలు సంపూర్ణంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దగ్గు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. చలి తీవ్రత తగ్గిన తరువాత తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ హస్పిటల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్,వైద్యాధికారులు డాక్టర్.సన, డాక్టర్. నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీలకు తాటి ప్రవళిక ఎంపిక

ఇల్లందు, జనవరి 27, ప్రజాజ్యోతి: ఇల్లందులోని సుదిమళ్ల టీజిటీడబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్ ) పాఠశాలకు చెందిన విద్యార్థిని తాటి ప్రవళిక గర్ల్స్ అండర్ –19 రగ్బీ విభాగంలో న్యూఢిల్లీలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న 69వ జాతీయ పాఠశాలల క్రీడా పోటీలు



(నేషనల్ స్కూల్ గేమ్స్) లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తాటి ప్రవళిక ప్రతిభను చాటడం జిల్లాకే గర్వకారణమన్నారు. జాతీయ పోటిల్లో ప్రవళిక ఉత్తమ ప్రదర్శన చేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తాటి ప్రవళికను అభినందించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 27, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్



విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు,అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు,ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి ,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాధ్ బాబు, రమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ**
**31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న ఉపసంహరణ**
**ఫిబ్రవరి 11న పోలింగ్ 13న ఓట్ల లెక్కింపు**

వికారాబాద్ ప్రతినిధి, జనవరి 27( ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు 2026 రెండో సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ తక్షణమే ప్రారంభమైందని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్





నిర్వహించారు. వికారాబాద్ జిల్లా నుంచి కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ సుధీర్, తాండూర్, వికారాబాద్, కోడంగల్, పరిగి మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్ సి సి) తక్షణమే అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ కాలంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, పట్టణ పరిధిలోని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు తదితర ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ: జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్ల పరిశీలన: జనవరి 31, నామినేషన్ ఉపసంహరణ: ఫిబ్రవరి 3 ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 11 పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఎన్నికల కమిషనర్ కోరారు.

## సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ్ముడికి దోచిపెట్టింది సరిపోలేదని.. ఇప్పుడు బావమరిది కళ్లల్లో ఆనందం చూసేందుకు సింగరేణి బొగ్గు కాంట్రాక్టులను కట్టబెడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోషించారని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సింగరేణిని అవినీతికి అడ్డాగా మార్చారని, పారదర్శకత లేకుండా టెండర్ల ప్రక్రియలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను తెరపైకి తెచ్చి వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన నిబంధనల వెనుక సీఎం కుటుంబ సభ్యుల హస్తం ఉందని, సీఎం 'కోల్ మాఫియా'కు నాయకుడిగా మారారని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒడిశాలోని నైనీ బ్లాక్ బొగ్గు వెలికితీత టెండర్లలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. గతంలో లాభాల్లో ఉన్న సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వీర్యం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యంగా 35 వేల కోట్ల విలువైన బొగ్గు గనుల కాంట్రాక్టులను తమకు నచ్చిన వ్యక్తులకు కట్టబెట్టేందుకే నిబంధనలను తుంగలో తొక్కారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. సైట్ విజిట్ పేరిట అనర్హులైన గుత్తేదారులకు అనుమతులు ఇస్తూ, అర్హులైన వారిని పక్కన పెట్టారని వారు పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సూత్రధారిగా వ్యవహరించారని బీఆర్ఎస్ నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

ఈ కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డికి పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. గవర్నర్‌ను కలిసిన తర్వాత న్యాయపరమైన పోరాటానికి కూడా సిద్ధమవుతామని సంకేతాలు ఇచ్చారు. కాగా, ఈ ఆరోపణలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖండిస్తోంది. టెండర్ల ప్రక్రియ పారదర్శకంగానే జరిగిందని, రాజకీయ దురుద్దేశంతోనే బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని మంత్రులు అంటున్నారు.మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో బీఆర్ఎస్ నేతల భేటీ తర్వాత ఈ వ్యవహారం మరింత ముదిరే అవకాశం ఉంది. సాక్ష్యాధారాలను గవర్నర్‌కు సమర్పించి, కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. సింగరేణి కార్మికుల ప్రయోజనాలను కాపాడటమే తమ ధ్యేయమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

# దార్ల శ్రీనివాస్ ను వరించిన స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం

### అంగడి కుర్మపల్లి విశ్వబ్రాహ్మణ బిడ్డకు అరుదైన గౌరవం

### సీనియర్ జర్నలిస్ట్ దార్ల శ్రీనివాస్ ఖాతాలో చేరిన మరో అరుదైన పురస్కారం

అబ్దుల్లాపూర్ మెట్టు, జనవరి 27 (ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా లోని అంగడి కుర్మపల్లి అనే మారుమూల



గ్రామంలో జన్మించి 2001 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ వచ్చి అక్కడ నివసిస్తూ జర్నలిజం వృత్తిలో రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను అక్షర రూపంలో వ్రాసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా,తన దైన శైలిలో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ముందుకు వెళుతున్న సీనియర్ జర్నలిస్టు, ప్రజాజ్యోతి రిపోర్టర్,దార్ల శ్రీనివాస్ కు మరో అరుదైన గౌరవం దక్కింది.2025 సంవత్సరంలో ఉగాది పండుగ సందర్భంగా ఉగాది పురస్కారాన్ని అందుకోవడమే కాకుండా,శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో విశ్వకర్మ ఐకాన్ జాతీయ గౌరవ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. తాజాగా తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు 2026 పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాలసముద్రంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని



నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ వరంగల్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద విచ్చేసి నిర్వాహకులతో కలసి ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేయడం జరిగింది.జర్నలిజం వృత్తిలో విశిష్టమైన సేవలు అందించడమే కాకుండా, సామాజిక సేవారంగంలో తనదైన శైలిలో ముందుకు వెళుతున్న సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల శ్రీనివాస్ ను ముఖ్య అతిథులు,నిర్వాహకుల చేతుల మీదుగా మెమొంటో, సర్టిఫికెట్,మెడల్ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు,అనంతరం స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్



పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా దార్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం భారతీయ సమాజం ఆధ్యాత్మికతకు స్వామి వివేకానంద చేసిన కృషిని స్మరించుకునేందుకు జనవరి 12వ తేదీని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందన్నారు.భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్,ఆ మహనీయుల



జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందన్నారు.తనకు దక్కిన ఈ అరుదైన గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.

# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

### ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి

### మంత్రిని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

హైదరాబాద్, జనవరి 27(ప్రజాజ్యోతి): మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర



సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి, అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా



సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్థపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లష్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో పాటు ఐదు సంవత్సరాల నిర్వహాణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## వేతన సవరణ, ఐదురోజుల పనిదినాలు

మొదటిపేజీ తరువాయి..


ఆఫ్ ఇండియా వంటి ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ సమ్మె చేపట్టారు. దీంతో బ్యాంకులు మంగళవారం మూతపడ్డాయి. . చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ ముఖ్యమైన డిమాండ్లు నెరవేర్చాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు ఈ సమ్మెకు దిగాయి. బ్యాంకు ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానంగా.. వారానికి ఐదు రోజుల పని దినాలు, వేతనాల పెంపు, పెన్షన్ సంస్కరణలు, 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం పూర్తిగా అమలు కావాలన్నవి ఉన్నాయి.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు



మొదటిపేజీ తరువాయి..

అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967